సూర్య
దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శుక్రవారం | 20 | డిసెంబర్ | 2024 | పేజీలు : 19



# వైభవంగా అయ్యప్ప పడిపూజ



4 లో

# బలగం మొగిలయ్య కన్నుమూత



కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మొగిలయ్య

బలగం సినిమా గాయకుడు మొగిలయ్య అనారోగ్యంతో మృతి

బలగం సినిమా ద్వారా పాపులర్ అయిన మొగిలయ్య

మొగిలయ్య స్వస్థలం వరంగల్ జిల్లా దుగ్గొండి

2 లో



## విన్నపాలపై ప్రభుత్వానికి

# పూర్తిస్థాయి నివేదిక అందిస్తాం

ఎస్సీ ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్

షెడ్యూల్ కులాల్లో ఉప వర్గీకరణ పై వివరణాత్మక ఆధ్యయనం కోసం హనుమకొండ లో బహిరంగ విచారణ

షెడ్యూల్ కుల సంఘాల నుంచి 135 దరఖాస్తుల స్వీకరణ

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, డిసెంబర్ 19 , మేజర్ న్యూస్ సూర్య: ఎస్సీ కులాల ఉప వర్గీకరణ కోసం నిర్వహించిన బహిరంగ విచారణలో తమ దృష్టికి వచ్చిన అభ్యర్థనలు, విన్నపాలపై పూర్తిస్థాయి నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందజేస్తామని ఎస్సీ ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో వివిధ ఎస్సీ కులాల నుంచి వినతి పత్రాలు స్వీకరిస్తున్నామని తెలిపారు. గురువారం హనుమకొండ కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ మిగతా 2లో..

## ఓసి త్రీ గనుల బ్లాస్టింగ్ తో

# కోటగుళ్ళకు ముప్పు

బ్లాస్టింగ్ తీవ్రతను వెంటనే తగ్గించాలి

భూ నిర్వాసితులకు వెంటనే పరిహారం అందించాలి

గ్రావిటీ కెనాల్ ద్వారా గణప సముద్రానికి నీటిని తరలించాలి

ఆయకట్టు కాలువలకు మరమ్మతులు చేపట్టాలి

విలేకరుల సమావేశంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



2 లో



7 లో

# విద్యార్థి జీవితంలో క్రీడలు ఎంతో ముఖ్యం

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

## ప్రోటోకాల్ పాటించని నర్సంపేట

# ఎంపిడిఓ కార్యాలయం

ఆఫీసులో సీఎం ఫోటో లేదు.!



2 లో


గురువారం 19 డిసెంబర్ 2024 సూర్య
గుంత తీశారు.. పూడ్చడం మరిచారు..

'సూర్య' కథనానికి స్పందన

- పైపు మరమ్మతులకు తీసిన గుంతను పూడ్చిన జిపి సిబ్బంది



2 లో

# బలగం మొగిలయ్య కన్నుమూత

నర్సంపేట, డిసెంబరు 19,మేజర్ న్యూస్(సూర్య):కమీడియన్ గా మంచి గుర్తింపు పొందిన వేణు యెల్దండి దర్శకత్వంలో దిల్ రాజు బ్యానర్ పై నిర్మించిన బలగం సినిమా తెలంగాణ లో ఎంత ప్రభంజనం సృష్టించిందో ఆ పాట కూడా అంత అదరణ పొందిందో అందరికి తెలిసిని విషయమే. ఈ సినిమాలో క్లైమాక్స్ సాంగ్ తోడుగా మాతో ఉండి నీడగా మాతో నడిచి పాట ప్రజల గుండెలను హత్తుకుంది. ఈ పాటనే సినిమాకు గుండెకాయ అయ్యింది. ఈ పాట పాడిన గాయకులు వరంగల్ జిల్లా దుగ్గొండి కి చెందిన కొంరమ్మ, మొగిలయ్య దంపతులు రాష్ట్ర వ్యాప్తంగా ప్రచుర్యంలోకి వచ్చారు. కొంరమ్మ భర్త మొగిలయ్య ఈరోజు తెల్లవారు జామున ఆనారోగ్యంతో మరణించారు. మొగిలయ్య వైద్య ఖర్చుల నిమిత్తం బలగం సినిమా డైరక్టర్ వేణు యెల్దండి, చిత్ర యూనిట్ తో పాటు ప్రభుత్వం కూడా ఆర్థిక సాయం అందించింది. ఈ మధ్యనే పొన్నం సత్తయ్య అవార్డు ఫంక్షన్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ మొగిలయ్య దంపతులకు ఇంటి స్థలతో పాటు ఇంటి నిర్మాణం చేసి ఇస్తామని, వైద్య ఖర్చులు మొత్తం ప్రభుత్వమే భరిస్తుందని ప్రకటించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. మొగిలయ్య మరణం పట్ల బలగం సినిమా డైరక్టర్ వేణు యెల్దండి, నటినటులు, దుగ్గొండి మండల ప్రజలు,సినిప్రేమికులు సంతాపం ప్రకటించారు.

## ప్రోటోకాల్ పాటించని నర్సంపేట ఎంపిడిఓ కార్యాలయం

### ఆఫీసులో సీఎం ఫోటో లేదు.!

నర్సంపేట, డిసెంబరు 19,మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ జిల్లాలోని నర్సంపేట ప్రభుత్వ కార్యాలయాలు ఎప్పుడూ ప్రత్యేకమే. ప్రతీ ప్రభుత్వ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటో పెట్టాలని నిబంధన ఉన్నప్పటికీ .అమలులో మాత్రం నర్సంపేట ఎంపీడీఓ కార్యాలయం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోన్నట్లు చర్చ జరుగుతోంది. క్షేత్రస్థాయిలో గమనిస్తే నిబంధనలను ఎలా తుంగలో తొక్కుతున్నారో స్పష్టం అవుతోంది. నర్సంపేట ఎంపీడీఓ కార్యాలయానికి ప్రతి రోజూ ఎంతో మంది ప్రజలు వారి సంక్షేమం పథకాల కోసం వస్తుంటారు. నర్సంపేట మండలం పరిధిలో మొత్తం 27 గ్రామపంచాయతీలకు 27 మంది గ్రామ పంచాయితీ కార్యదర్శులు ఉన్నారు. వీరందరూ కూడా ఎంపీడీవో కార్యాలయానికి అనుసంధానంలో ఉంటున్న సంగతి తెలిసిందే. కొత్త ప్రభుత్వం వచ్చి సంవత్సరం దాటినప్పటికీ మండల ప్రధాన అధికారులకు ప్రోటోకాల్ గుర్తుకు రావడం లేకపోవడం గమనార్హం. మండల ప్రధాన కార్యాలయమైన ఎంపీడీఓ కార్యాలయంలో ఎక్కడ కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో పెట్టాలని ఆలోచన సైతం లేకపోవడం వారి పనితీరుకు అద్దం పడుతోంది. ఈ ఘటనపై మండల వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి ప్రభుత్వ కార్యాలయంలో తప్పనిసరిగా ముఖ్యమంత్రి ఫోటో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## 'సూర్య' కథనానికి స్పందన

### - పైపు మరమ్మతులకు తీసిన గుంతను పూడ్చిన జిపి సిబ్బంది


గురువారం 19 డిసెంబర్ 2024 సూర్య

గుంత తీశారు.. పూడ్చడం మరిచారు..

- పైపు మరమ్మతు సరే.. రోడ్డు మరమ్మతేది సార్

- అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ఠ

మరిపెడ,డిసెంబర్ 19,మేజర్ న్యూస్(సూర్య):ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్న గుంతను జిపి అధికారులు సిబ్బంది పూడ్చేశారు.'గుంత తీశారు.. పూడ్చడం మరిచారు'పేరిట గురువారం సూర్య దినపత్రికలో ప్రచురితమైన కథనానికి మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల అధికారులు స్పందించారు. ఇటీవల మిషన్ భగీరథ పైప్ లైన్ మరమ్మతు కోసం భూక్యా తండ జిపి అంగన్వాడీ బజారులో జిపి సిబ్బంది గుంతను తీశారు. అయితే మరమ్మతు అనంతరం పూడ్చకుండా వదిలేయడంతో బజారు వాసులు ఇబ్బంది పడ్డారు. దీంతో ప్రజా సమస్యను సూర్య దినపత్రిక ప్రచురితం చేసి ఉన్నతాధి కారుల దృష్టికి సమస్యను తీసుకెళ్ళింది.వెంటనే స్పందించిన ఉన్నతాధికారులు గుంతను పూడ్చి రోడ్డును యధాతధంగా చేశారు. దీంతో తండావాసులు సూర్యపత్రికను అభినందించారు.తండా సమస్యను పరిష్కరించిన సూర్య పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.

## విన్నపాలపై ప్రభుత్వానికి

# పూర్తిస్థాయి నివేదిక అందిస్తాం

మొదటి పేజీ తరువాయి..

కులాల విచారణ కమిషన్ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాల్లో ఉప వర్గీకరణ పై వివరణాత్మక ఆధ్యయనం కోసం వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలో బహిరంగ విచారణ నిర్వహించారు. వర్గీకరణపై ఉమ్మడి జిల్లా పరిధిలోని వివిధ ఎస్సీ కుల సంఘాలు ఇచ్చిన దరఖాస్తులను ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఏక సభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ మాట్లాడుతూ షెడ్యూల్ వివిధ ఎస్సీ కుల సంఘాల నుంచి 135 వినతులు, అభ్యర్థనలు అందాయని తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన న్యాయపరమైన అంశాలు, ఉద్యోగ, సామాజిక పరిస్థితులు, చరిత్రాత్మక వ్యవహారాలను అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం కమిషన్ ను ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల కుల సంఘాల అభ్యర్థనలు , వినతులు స్వీకరించి ప్రభుత్వానికి పూర్తి స్థాయి నివేదిక అందిస్తామని పేర్కొన్నారు. బహిరంగ విచారణ జరగకంటే ముందు హనుమకొండ ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి ఏక సభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్కను అందజేశారు. పలు అంశాలను చర్చించారు. అనంతరం సోషల్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ను ఘనంగా సన్మానించారు. వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలోని హనుమకొండ, మహబూబాబాద్, ములుగు, భూపాల్ పల్లి జిల్లాల నుంచి ఎస్సీ కుల సంఘాల నాయకులు ప్రతినిధులు పెద్ద సంఖ్యలు తరలివచ్చారు.

### హసన్పర్తి మండలం సుబ్బాయ పల్లి ఎస్సీ కాలనీ సందర్శన



హసన్పర్తి మండలం సుబ్బాయపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీని ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సీలతో ప్రత్యేకంగా మాట్లాడారు. వసతుల కల్పన, మౌలిక సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుక రావాలని ఆయన కాలనీ వాసులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,సాంఘిక సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ శ్రీధర్, వరంగల్ ఉమ్మడి జిల్లాల డిఎస్సి డివో , ఎస్ డబ్ల్యూ ఓ లు, ఎస్సీ, ఎస్టి, విజిలెన్స్ కమిటీ మెంబర్ ఈవి శ్రీనివాస్ రావు, పలువురు జిల్లా అధికారులు, వివిధ ఎస్సీ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.









# ఓసి త్రీ గనుల బ్లాస్టింగ్ తో కోటగుళ్ళకు ముప్పు

గణపురం డిసెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య: పరశురాం పల్లి సమీపంలో ఉన్న ఓ సి త్రీ గని వల్ల పరిసర గ్రామాల ప్రజలతో పాటు చారిత్రక కట్టడమైన కోటగుళ్ళకు ముప్పు పొంచి ఉందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం గణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓసి త్రీ గనుల వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని గని ప్రారంభ సమయంలో సంబంధిత కాంట్రాక్ట్ కంపెనీ ఒప్పందం చేసుకున్న విధంగా కాకుండా ఎక్కువ మోతాదులో బ్లాస్టింగ్ చేయడం వల్ల గణపురం మండలంలోని గ్రామాలే కాకుండా సుమారు పది కిలోమీటర్ల వరకు బ్లాస్టింగ్ ప్రభావం ఉంటుందన్నారు. కేవలం గణపురం కోటగుళ్ళకు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఓసి త్రీ వల్ల ఆలయానికి ప్రమాదం పొంచి ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా రామప్ప నుండి గణప సముద్రం సరస్సుకు వచ్చే గ్రావిటీ కెనాల్ త్వరితగతిన పూర్తి చేసి నీటిని గణప సముద్రానికి తరలించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర డిమాండ్ చేశారు. ఓసి త్రీ నిర్వాసితులకు వెంటనే ఎకరాకు 30 లక్షలకు పైగా పరిహారం చెల్లించాలన్నారు. గణపసముద్రం సరస్సు ఆయకట్టు కాలువలు సరిగా లేకపోవడం వల్ల చివరి ఆయకట్టుకు నీరందని పరిస్థితి ఉందని వెంటనే ప్రభుత్వం స్పందించి కాలువలకు మరమ్మతులు చేపట్టాలని గండ్ర అన్నారు. గతంలో కోట గుళ్ళ అభివృద్ధికి తన వంతు కృషి చేశానని తాము అధికారంలో ఉన్న సమయంలోనే కోట గుళ్ళు ఆలయానికి సంబంధించిన పూర్తి సమాచారం తీసుకుని అప్పటి కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డితో కలిసి ఢిల్లీకి వెళ్లి గతంలోనే నిధుల కోసం వినతులు సమర్పించామని ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం రామప్ప తో కలిపి కోటగుళ్ళు గణప సముద్రం సరస్సుకు నిధులు కేటాయించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి , బైరగాని కుమారస్వామి గౌడ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, గంజి జెన్నయ్య దేవేందర్ రావు, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప పడిపూజ

## ములుగులో నగర సంకీర్తన

ములుగు రూరల్ , డిసెంబర్ 19 ( మేజర్ న్యూస్ సూర్య ): అయ్యప్ప మాల ధారణ భక్తుల పడిపూజ మహోత్సవం ములుగులో వైభవంగా జరిగింది. భక్తమండలి ఆధ్వర్యంలో గురువారం మాల ధారణ భక్తులు రామాలయం నుంచి జాతీయ రహదారి మీదుగా శివాలయం, తదితర వీధుల్లో నగర సంకీర్తన చేస్తూ తిరిగారు. ఈ సందర్భంగా శివపార్వతులు, వినాయకుల వేషధారణతో భక్తులు వేసిన నృత్య ప్రదర్శన అలరించాయి. అనంతరం రామాలయ ప్రాంగణంలో 18మెట్లతో కూడిన ఉత్సవాన్ని మాల ధారణ భక్తులు నిర్వహించారు. గురుస్వాములు ప్రత్యేక మంత్రోచ్చారణలతో పూజలు నిర్వహించగా పట్టణ కేంద్రంలోని భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తమండలి సభ్యులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, పైడిమల్ల గోపి, కొత్త సురేందర్, వాసుదేవ రెడ్డి, బాణాల రాజ్ కుమార్, సానికొమ్ము శ్రీనాథ్ రెడ్డి, కొండి రవీందర్, ఆవుల ప్రశాంత్ రెడ్డి, రవి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.







## పోలీస్ కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన శాయంపేట ఎస్ఐ



పరకాల, డిసెంబర్ 19, మేజర్ న్యూస్ సూర్య: పరకాల డివిజన్ పరిధిలోని శాయంపేట పోలీస్ స్టేషన్ నూతన ఎస్. ఐ గా బాధ్యతలు చేపట్టిన పరమేశ్వర్ గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ను మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ప్రజలు పోలీసులపై ఉన్న నమ్మకానికి తగ్గట్లుగా నిజాయితీతో పని చేయాలని సిపి నూతన ఎస్.ఐ కి సూచించారు.

## హాస్టల్ పరిసరాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలి



**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

హసన్పర్తి ,డిసెంబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య): ప్రైవైట్ హాస్టల్స్ తప్పని సరిగా సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని పోలీస్ కమిషనర్ ప్రైవైట్ హాస్టల్స్ యజమానులకు సూచించారు. నేరాల నియంత్రణలో భాగంగా హనుమకొండ డివిజనల్ పోలీసుల ఆధ్వర్యంలో హనుమకొండలోని ప్రైవేట్ హాస్టల్స్ యజమానులతో స్థానిక భీమారంలోని శుభం కళ్యాణ వేదిక లో సిపి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్ యాజమాన్యం తీసుకోవల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేశారు ఇందులో ప్రధానంగా హాస్టల్ వచ్చి పోయే వారి వివరాలను ఎప్పటికప్పుడు నోట్ చేసుకోవాలని, అలాగే హాస్టల్ వుండే వారి దినచర్య పై నజర్ పెట్టాలని. రాత్రి సమయాయాల్లో వారిని బయటికి వెళ్లేందుకు అనుమతించవద్దని, వీరి కోసం వచ్చే వారి గురించి తగిన సమాచారం తీసుకోవాలని. స్థానిక పోలీసుల సహకారం తీసుకోనే విధంగా యాజమాన్యం ఈనెల 31 తారీకు లో తగు చర్యలు తీసుకోవాలని, జనవరి నుండి హాస్టల్స్ ముమ్మరంగా తనిఖీలు చేపట్టడం జరుగుతుందని. సూచనలు పాటించని హాస్టల్స్ పైచర్యలు తీసుకోబడుతాయని సి పీ తెలిపారు. ఈ కార్యక్రమం ఎ. ఎస్. పి భట్, ఏసీపీ దేవేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు సతీష్, రవి కుమార్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను

# పారదర్శకంగా నిర్వహించండి



## బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే క్షేత్ర స్థాయి లో సర్వే తీరు పరిశీలన

వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 19 ,మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను పారదర్శకం గా నిర్వహించాలని బల్దియా కమిషనర్ డాక్టర్అశ్విని తానాజీ వాకడే అన్నారు. నగర పరిధి 17 వ డివిజన్ ఆదర్శ కాలనీ లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ సర్వే తీరు ను కమిషనర్ క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ భూమి ఉండి గృహ నిర్మాణం కోసం సమగ్ర సర్వే ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియలో భాగంగా సర్వే నిర్వహిస్తున్న తరుణం లో వాస్తవ సమాచారం నమోదు చేయాలని అర్హులైన లబ్ధిదారులు గృహ నిర్మాణానికి అవసరమైన స్థలాల తో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డును పరిశీలించాలని రేషన్ కార్డు లో తప్పనిసరిగా లబ్ధిదారుల పేరును ఉండేలా చూడాలని కమిషనర్ తెలిపారు. కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ కృష్ణా రెడ్డి ఆర్ ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పగిలిన మిషన్ భగీరథ పైప్ లైన్ వృధాగా పోతున్న నీరు



## పట్టించుకోని అధికారులు

గణపురం రూరల్ డిసెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చెల్పూర్ శివారు కుందూరుపల్లి మోరంచ పల్లి గ్రామాల మధ్య మిషన్ భగీరథ ప్రధాన పైప్ లైన్ పగిలి గంటల తరబడి నీరు వృధాగా పోతుంది. జాతీయ రహదారి సమీపంలో పైప్ లైన్ పగిలిపోయి నీరు ఉదృతంగా రోడ్డు పైకి చిమ్మడంతో వచ్చి పోయే వాహనదారులు కూడా ఇబ్బందులు పడ్డారు. రోడ్డు సమీపం మొత్తం నీటితో జలమయమైంది. మరి కొంతమంది వాహనదారులు నీటి ఉధృతి ఉండడంతో తమ వాహనాలు శుభ్రపరచుకున్నారు ప్రధాన పైప్ లైన్ పగిలి నీరు వృధాగా పోతున్నా అధికారులు మాత్రం ఎవరు స్పందించలేదు. మిషన్ భగీరథ నిర్వహణపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతుంది.



## కేంద్ర మంత్రి అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలి



పరకాల, డిసెంబర్ 19, మేజర్ న్యూస్ సూర్య: కేంద్ర మంత్రి అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలని బిఎస్పి రాష్ట్ర కార్య దర్శి శనిగరపు రాజు డిమాండ్ చేశారు. గురువారం పరకాలలో కేంద్ర మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేఖంగా నిరసన ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ కు పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. దిష్టిబొ మ్మ ను దగ్ధం చేయడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోనగా చిత్ర పటాన్ని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి శనిగరపు రాజు, నియోజకవర్గ అధ్యక్షులు కాకి శరత్ చంద్ర లు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పసుల వినయ్ అంబేద్కర్, కర్రె రమేష్, విష్ణు , మడికొండ ప్రశాంత్, బిఎస్యూ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మంద సురేష్, మచ్చ పవన్, కళ్యాణ్, రాజేంద్రప్రసాద్, దొగ్గెల విజయ్, మచ్చ రాజేష్, పసుల బిక్షపతి, ఓనపాకల కుమార్, పెండెల చందు తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత గుట్కా అంబర్ ప్యాకెట్లను పట్టుకున్న కాజీపేట పోలీసులు

కాజీపేట డిసెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట కేంద్రంలో పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కాజీపేట సబ్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ తన సిబ్బందితో కలిసి కాజీపేట ఏరియాలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నిషేధిత గుట్కా, అంబర్ తంబాకు లాంటి మత్తు పదార్థాల ప్యాకెట్లను అమ్ముతున్న వారిని పట్టుకున్నారు. సులభమైన మార్గంలో డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ నిషేధిత గుట్కా, అంబర్ ప్యాకెట్లను తక్కువ ధరకు కొనుగోలు చేసి ప్రజలకు ఎక్కువ ధరకు అమ్ముతున్నారన్న సమాచారంతో కాజీపేట పోలీసులు సోమిడి ప్రాంతానికి చెందిన రంగు ప్రేమ్ సాగర్ అనే వ్యక్తి దగ్గర బాబా బ్లాక్ టొబాకో 7ప్యాకెట్లు, ఆర్ఆర్ టొబాకో 19 ప్యాకెట్లు, (చిన్నవి), అంబర్ పొగాకు 24 ప్యాకెట్లు, ఆనర్ టొబాకో 3ప్యాకెట్లు, నంబర్ 1 టొబాకో 5ప్యాకెట్లు. విష్ణుపురికి చెందిన దబ్బేటి నారాయణ దుకాణంలో 26 అంబర్ ప్యాకెట్లు, 5. ఆర్.ఆర్ ప్యాకెట్లు, 29 వి1 గుట్కా ప్యాకెట్లు, 12 స్వాగత్ టొబాకో ప్యాకెట్లు. విష్ణుపురిలోని మరో దుకాణంలో భైరబోయిన సదానందం కు చెందిన దుకాణంలో 78 అంబర్ ప్యాకెట్లు, 52 అంబర్ పొగాకు ప్యాకెట్లు, 41 వి1 గుట్కా ప్యాకెట్లు, 7 అనర్ గుట్కా ప్యాకెట్లు, 3 స్వాగతం పొగాకు ప్యాకెట్లు, 8 జే కే జరదా ప్యాకెట్లు. విష్ణుపురి ప్రాంతానికి చెందిన గొట్టముక్కల నటరాజ్ దుకాణంలో 19 రాజశ్రీ గుట్కాలు, 12 విమల్ గుట్కా ప్యాకెట్లు, రెండు బాబా గుట్కా ప్యాకెట్లు, మూడు జెకె గుట్కా ప్యాకెట్లు (పెద్దవి), 5 వి1 గుట్కా ప్యాకెట్లు (చిన్నవి), 18 టైగర్ గుట్కా ప్యాకెట్లను పట్టుకోవడం జరిగింది. మొత్తం వీటి విలువ సుమారుగా 4,655. రూ . ఉంటుందని కాజీపేట సీఐ తెలిపారు.

## మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్ట్



గీసుగొండ డిసెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య): అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన మాల మహానాడు నాయకులను, కార్యకర్తలను గీసుగొండ పోలీసుల ముందస్తు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి తుప్పరి నరసింహ స్వామి,గీసుగొండ మండల అధ్యక్షులు నాంపల్లి శ్రీనివాస్,గ్రామ అధ్యక్షుడు పసుల బాలరాజు,గ్రామ అధ్యక్షులు పసుల సతీష్,గ్రామ కార్యదర్శి పసుల సంపత్,కుమార్, లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి పశుల బిక్షపతి,దేవేందర్ ఉన్నారు.

## చెల్పూర్ రామాలయంలో విగ్రహాల ఏర్పాటుకు రూ.3 లక్షల విరాళం



గణపురం రూరల్, డిసెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చెల్పూర్ శ్రీ రామచంద్రస్వామి దేవాలయానికి చెల్పూర్ గ్రామానికి చెందిన సూర్యనేని తిరుమల్ రావు గురువారం రూ.3 లక్షలను ఆలయానికి అందజేశారు. ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా ఆలయంలోని ప్రధాన మూల విరాట్లు నవగ్రహాల కోసం అయ్యే ఖర్చులో భాగంగా మొత్తం 6 లక్షల 30 వేలు కాగా అందులో మొదటి విడత రూ 3 లక్షలను ఆలయానికి తిరుమలరావు అందజేశారు. ఆలయంలో ఫిబ్రవరిలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా గ్రామస్థులు తిరుమలరావు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

### ఎస్సీ వర్గీకరణ అధ్యయన కమిటీకి ఎంఆర్పీఎస్ వినతి

### దంతాలపల్లి మండల అధ్యక్షుడు సోమారపు లింగయ్య



దంతాలపల్లి డిసెంబర్19 (సూర్య మేజర్ న్యూస్) హనుమకొండలోని శుక్రవారం కలెక్టరేట్ లోని రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఎస్సీ వర్గీకరణ కోసం డాక్టర్ గౌరవ షమీం అక్తర్ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాల వర్గీకరణ అధ్యయనం కోసం ఏర్పాటు చేసిన కమిటీ కి దంతాలపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు సోమారపు లింగయ్య మాదిగ మరియు ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి మధు వెంకన్న భార్గవ్ జిల్లా నాయకులు చాగంటి రమేష్ మాదిగ వినతి పత్రం అందజేయడం జరిగింది ఎస్సీ వర్గీకరణ నను వెంటనే అమలు చెయ్యాలని కోరారు



## ఎమ్మెల్యే కడియం శ్రీహరిని సన్మానించిన నీల శ్రీధర్

స్టేషన్ ఘనపూర్, డిసెంబర్19,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో గురువారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ గ్రామ విస్తృత స్థాయి సమావేశానికి మాజీ ఉపముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.నియోజవర్గ అభివృద్ధికి 750 కోట్ల నిధులు మంజూరు చేయించిన సందర్భంగా ఎమ్మెల్యేను కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు నీల శ్రీధర్ శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్య క్రమంలో జిల్లా సీనియర్ నాయకుడు చింతకుంట్ల నరేందర్ రెడ్డి,మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ నీల వెంకటేశ్వర్లు,మాజీ ఎంపీటీసీ గన్ను నర్సింహులు, నాయ కులు నీల సోమయ్య,నీల నర్సింహులు,మునిగెల సంపత్ ,నీల సాంబరాజు,నీల రాజు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా పట్టివేత

### నిందితుని పై కేసు నమోదు: సిఐ సంతోష్



ఆత్మకూరు డిసెంబర్ 19 ,(సూర్య న్యూస్): అక్రమంగా తరలిస్తున్న గుడంబాను స్వాధీనం చేసుకుని ఒకరి పై కేసు నమోదు చేసిన సంఘటన ఆత్మకూరులో గురువారం చోటు చేసుకుంది. ఆత్మకూరు సిఐ సంతోష్ కథనం ప్రకారం నల్లవెల్లి మండలం నందిగామకు చెందిన ఇస్లావత్ రాజేందర్ పల్సర్ మోటార్ సైకిల్ పై 56 లీటర్ల గుడుంబాను తరలిస్తుండగా నిందితున్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు రాజేందర్ పైన ఆత్మకూరు ఇంతజా జరగంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు కేసులు నమోదైనట్లు సిఐ తెలిపారు.

## బైండ్ల కులాన్నిబి గ్రూప్ నుండి ఏ గ్రూపులోకి చేర్చాలి

### బైండ్లకులరాష్ట్రకార్యదర్శి జిలకర యాలాద్రి

### రాష్ట్ర షెడ్యూల్ కులాలకమిషన్ చైర్మన్ కి వినతి పత్రం అందజేత



నెల్లికుదురుడిసెంబర్ 19 మేజర్ న్యూస్(సూర్య): ఏబిసిడి వర్గీకరణలో భాగంగా బైండ్ల కులాన్ని బి గ్రూప్ నుండి ఏ గ్రూపులోకి మార్చాలని బైండ్లకుల రాష్ట్ర కార్యదర్శిజిలకర యాలాద్రి అన్నారు. గురువారం హనుమకొండలోని కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల విచారణకమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ ని మర్యాదపూర్వకంగా కలిసి బైండ్ల కుల నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు.అనంతరంచరవాణిలో యాదాద్రి మాట్లాడుతూఆరు లక్షల జనాభాకు పైగా ఉన్న బైండ్ల కులాన్నిబి గ్రూప్ నుండి ఏ గ్రూపులోకి మార్చి 7% తగ్గకుండా ఎనిమిది శాతానికి రిజర్వేషన్లను పెంచాలనిఅన్నారు.బైండ్ల కులం కూడా అభివృద్ధి దిశగా ఎదగాలంటే ప్రభుత్వం సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలోబైండ్ల కుల రాష్ట్ర అధ్యక్షులు గంగుల శ్రీనివాస్,జిలకర కృష్ణకర్ రాష్ట్ర నాయకులు,వరంగల్ జిల్లా అధ్యక్షులువనం ఏకాంతం తదితరులుఉన్నారు.

## నేటి నుండి 22 వరకు ఉచిత ధ్యాన శిక్షణ

వరంగల్ లీగల్: డిసెంబర్ 19 :మేజర్ న్యూస్ (సూర్య) ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా శ్రీరామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నెస్ సంస్థ ఆధ్వర్యంలో, సుబేదారి పోస్ట్ ఆఫీస్ ఎదురుగా ఆవోప భవన్ లో డిసెంబర్ 20 నుండి ,22 వరకు సాయంత్రం 5:30 నుండి 7 గంటల వరకు ఉచిత ధ్యాన శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ సిహెచ్ శారద గురువారం తెలిపారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కేంద్రమంత్రి అమిత్ షా అంబేద్కర్‌ను చులకనగా మాట్లాడడం హేయమైన చర్య

### అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

### కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకుబ్

నర్సింహుల పేట డిసెంబర్ 19 సూర్య మేజర్ న్యూస్. కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ ను చులకనగా మాట్లాడటం హేయమైన చర్య, కేంద్ర మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్. బిజెపి కేంద్రమంత్రి అమిత్ షా నిన్న పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ ను చులకనగా మాట్లాడుతూ అవమానించిన దానికి నిరసనగా మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకుబ్ మాట్లాడుతూ అంబేద్కర్ ని అవమానిస్తే భారత రాజ్యాంగాన్ని అవమానించినట్టే అని భారత రాజ్యాంగాన్ని అవమానిస్తే ఈ దేశాన్ని దేశ ప్రజలను అవమానించినట్టే అని అన్నారు, అమిత్ షా వ్యాఖ్యలు దేశ ప్రజలను భారత రాజ్యాంగమును అగౌరవ పరిచేలా ఉన్నాయని అన్నారు. ఈరోజు అమిత్ షా పార్లమెంటులో ఉండడానికి అలాగే తనకు నచ్చిన మతం గురించి మాట్లాడడానికి స్వేచ్ఛనిచ్చింది అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే ఆర్టికల్ 25 అని గుర్తు చేశారు. దేశంలో పలు సందర్భాల్లో బిజెపి నాయకులు రాజ్యాంగాన్ని మారుస్తామని ప్రత్యక్షంగా ప్రకటించడం దేశ విద్రోహ చర్యగా పరిగణించాలని అన్నారు.రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో భాగంగా బిజెపి ప్రభుత్వం ఈ



రకమైనటువంటి వాక్యాలు చేస్తుందని అన్నారు. ఒక గొప్ప సంఘ సంస్కర్త రాజ్యాంగ నిర్మాత అయినటువంటి అంబేద్కర్ ని ఒక ప్రజాస్వామ్య బద్ధమైన పదవిలో ఉండి కూడా విమర్శించడం సరైనది కాదని దీనికి వెంటనే అమిత్ షా తన పదవికి రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకుబ్,జాటోత్ సురేష్, పరశురాములు, చందులాలు, కిషన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి జీవితంలో క్రీడలు ఎంతో ముఖ్యం

## రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 19, మేజర్ న్యూస్ సూర్య: ప్రతి విద్యార్థి జీవితంలో క్రీడలు ఎంతో ముఖ్యమని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జేఎన్ఎస్ లో రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్ పోటీలను తెలంగాణ స్టేట్ అథ్లెటిక్ అసోసియేషన్ చైర్మన్ శివసేనా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. వర్చువల్ విధానం ద్వారా రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక వికాస దృఢత్వానికి దోహదపడతాయన్నారు. క్రీడలు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయన్నారు. సహనము, క్రమశిక్షణ, తదితర నైపుణ్యాలను క్రీడలు పెంపొందిస్తాయన్నారు. క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా చీఫ్ మినిస్టర్స్ కప్ పోటీలు పండగ వాతావరణం లో జరుగు తున్నాయని అన్నారు. రాష్ట్రంలో జిమ్నాస్టిక్స్ అనగానే ఓరుగల్లు గుర్తుకు వస్తుందన్నారు. ఇక్కడి క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ పోటీలలో పాల్గొన్నారని గుర్తు



చేశారు. కోచ్ లుగా, క్రీడాధికారులుగా పనిచేశారని పేర్కొన్నారు. హనుమకొండ లో జరుగుతున్న రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్స్ పోటీలలో 15 జిల్లాల నుంచి 200 మంది బాల బాలికలు, 50 మంది అధికారులు పాల్గొంటున్నారని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ చీఫ్ మినిస్టర్స్ కప్ పోటీలలో భాగంగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్స్ లో క్రీడాకారులు తమ ప్రతిభను చాటాలన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్స్ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శివసేనారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జూన్ లో స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభం కాబోతుందన్నారు. గత 10 ఏళ్లలో స్పోర్ట్స్ కు తగినంత ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల ప్రతిభను గుర్తించేందుకు క్రీడలను నిర్వహిస్తుందన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని, చెడు వ్యసనాల వైపు మళ్లకుండా ఉంటారని అన్నారు. చదువులతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలన్నారు. క్రీడల్లో రాష్ట్రానికి దేశానికి మంచి పేరును తీసుకు రావాలన్నారు. హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ గ్రామ,మండల, జిల్లా స్థాయిలలో క్రీడలలో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక య్యారని అన్నారు. క్రీడలలో తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు. క్రీడలలో ఒకరు మాత్రమే విజయం సాధిస్తారని తెలిపారు. ముంబై నుంచి వచ్చిన క్రీడా అధికారులు క్రీడాకారులలో ని ప్రతిభను గుర్తిస్తారని అన్నారు. క్రీడలలో ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. చీఫ్ మినిస్టర్స్ కప్ జిల్లాస్థాయి పోటీలు ముగియగా ప్రతిభ చాటిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అజీజ్ ఖాన్, జిల్లా యువజన క్రీడల అధికారి అశోక్ కుమార్, ఇతర అధికారులతో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు.

# పోస్ట్ మాస్టర్ జనరల్ సుమతికి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి రూరల్ డిసెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య:పోస్ట్ మాస్టర్ జనరల్ హైదరాబాద్ రీజియన్ సుమిత అయోధ్య జిల్లాకు విచ్చేసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్వాగతం పలికి మొక్కను అందించారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ముఖ్య ప్రణాళిక అధికారి బాబురావుతో కలిసి కేంద్ర ప్రభుత్వ పథకాలు, పాస్ పోర్ట్ సేవలు, పింఛన్లు తదితర పోస్టల్ సేవలను అడిగి తెలుసుకున్నారు. నీతి ఆయోగ్ భూపాలపల్లి జిల్లాను ఆకాంక్షాత్మక జిల్లాగా ప్రకటించిన నేపథ్యంలో పోస్టల్ శాఖ నోడల్ అధికారిగా జిల్లాకు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోస్టల్ శాఖ అందిస్తున్న ఫైనాన్షియల్ ఇన్క్లూజన్ ,సర్వీస్ డెలివరీపై దృష్టి సారించి సేవలను సవాళ్లను అధ్యయనం చేయడం జరుపుతుందన్నారు. సమస్యలు పరిష్కరించి విస్తారమైన పోస్టల్ నెట్వర్క్ ద్వారా ఈ జిల్లాలో సేవల విస్తరణను మెరుగుపరచడానికి వ్యూహాలను సూచించడం ఈ పర్యటన యొక్క ఉద్దేశ్యమని తెలిపారు. ఈ పర్యటన కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల అమలుతో సహా తపాలా సేవలను మరింత లక్ష్యంగా ప్రభావవంతంగా అమలు చేస్తుందని తెలిపారు.





# సోదా ఆధ్వర్యంలో డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్‌కు మెమోరాండం

పరకాల, డిసెంబర్ 19, మేజర్ న్యూస్ సూర్య; ఏబిసిడి వర్గీకరణకు చట్ట బద్దత కల్పించాలని మద్దతు తెలుపుతూ వాల్మీకి అలిండియా సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి , తెలంగాణ వాల్మీకి యూత్ ఫ్రంట్ రాష్ట్ర అధ్య క్షులు సోదా రామకృష్ణ ఆధ్వర్యంలో ఎస్సీ ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ కు మెమోరాండం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ చట్టబద్దత కల్పించాలని వారి జనాభా తమాషా ప్రాతిపదికన విద్యా, ఉద్యోగ ఇతర రంగాలలో సముచిత స్థానం కల్పించాలని వినతి పత్రంలో పేర్కొనట్లు తెలిపారు.ఆయన వెంట హనుమకొండ జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షులు అమిత్ బహుత్, విజయ బహుత్, ఆకాష్ కాకుడా , రాజు బహుత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోపాటు క్రీడల్లో అధిక ప్రాధాన్యత కల్పించాలి

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19,మేజర్ న్యూస్ (సూర్య ): పల్లె స్థాయి నుండి గ్రామీణ క్రీడలు,సంస్కృతి, సాంప్రదాయాలను వెలికి తీయడానికి ముఖ్య మంత్రి ఛాంపియన్షిప్ క్రీడా కప్ పోటీలు ఎంతో ఉప యోగపడతాయని,క్రీడలు మనలో సంకల్పశక్తి, ఒడిదుడుకులను అధిగమించే సామర్థ్యాన్ని పెంచి, ఆత్మవిశ్వాసాన్ని మరింత బలపరుస్తాయని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియం నందు జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, జిల్లా స్థాయి సీఎం కప్ 2024 క్రీడా పోటీలకు అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి,తో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము గ్రామీణ, పట్టణ క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనడానికి తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో ఈ పోటీలను నిర్వహించడం జరుగుతుంద న్నారు. క్రీడలు శారీరక ఆరోగ్యానికే కాకుండా విద్యా, వ్యక్తిత్వ వికాసానికి, క్రీడల ద్వారా టీం వర్క్, నాయకత్వం,సంకల్పశక్తి వంటి అనేక విలువలు నేర్చుకోవచ్చని,ఇవి ప్రొఫెషనల్ జీవితంలో మరింతగా ఉపయోగపడతాయని అన్నారు. వ్యక్తిగతంగా విజయం సాధించడం కంటే టీమ్గా కలిసి పని చేయడం చాలా ముఖ్యమని, అధికారుల పనితీరులో కూడా ప్రతిబింబిస్తుందని అన్నారు.





ప్రస్తుతకాలంలో పెరుగుతున్న పోటీ ప్రపంచంలో మానసిక ఒత్తిడి అధికమవుతున్న నేపథ్యంలో క్రీడలు మన ఆలోచనా విధానాన్ని మెరుగుపరుస్తాయని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. క్రీడాస్ఫూర్తి, సంకల్పశక్తి, ఒడిదుడుకులను ఎదుర్కొనే సామర్థ్యం క్రీడల ద్వారా పెరుగుతాయని, ఇవి మన జీవితంలో ఆత్మవిశ్వాసాన్ని మరింత బలపరుస్తాయని అన్నారు. గ్రామ, మండల స్థాయిలో గెలిచి జిల్లా స్థాయికి ఎంతో కష్టపడి వచ్చిన క్రీడాకారులు, అదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయిలో కూడా గెలిచి జిల్లాకు మంచి పేరు తీసుకోని రావాలని ఆకాంక్షించారు. క్రీడలు కేవలం వినోదం కాదనీ ప్రతిభను మరింత ఎత్తుకు తీసుకెళ్లే వేదిక కావాలని, ఆ తర్వాత జాతీయ, అంతర్జాతీయ స్థాయిలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.అనంతరం మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్ ఫైనలిస్టులను, బాలురు, బాలికలను జిల్లా కలెక్టర్ ప్రశంసించి ఫైనల్ మ్యాచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఆర్డిఓ కృష్ణవేణి, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా క్రీడల అధికారినీ జ్యోతి, మహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్ రెడ్డి, పి.ఈ.టి లు, నయీమ్ శంకర్ నాయక్ పద్మావతి,ఐలయ్య, సునీత , క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.





## నేను ఎప్పుడు కార్మికుల పక్షాననే ఉంటా

### 40 సంవత్సారాలుగా రాజకీయాల్లో ఉన్నా

### ఏనాడు కబ్జా దారునిగా నాకు పేరు లేదు

### మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు



వరంగల్ , డిసెంబర్ 19, మేజర్ న్యూస్ సూర్య: నేను ఎప్పుడు కార్మికుల పక్షాననే ఉంటానని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు అన్నారు. గురువారం నిర్వహించిన ప్రెస్ మీట్ లో కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నా ఏనాడు కబ్జాదారునిగా నాకు పేరు లేదని తెలిపారు. ఒక బిసి నాయకునిగా ఇంత వరకు వచ్చాను అంటే అది ప్రజల పుణ్యమేనన్నారు. ఓం నమ: శివాయ తన షాపింగ్ మాల్ నిర్మాణం కోసం హైదారబాద్ లో కలిసినట్లు చెప్పారు. నమ: శివాయ ను దగ్గరికి తీయడంలో నా స్వార్థం ఉందని తెలిపారు. ఎందుకంటే నమ: శివాయ కి కేటీఆర్, కేసీఆర్ , కవిత దూరం అవుతారని పేర్కొన్నారు. అజంజాహి గ్రౌండ్ లోని కార్మిక భవనం కుడా పరిధిలో లేదన్నారు. అజంజాహి కార్మికుల ఆశయం మేరకు అదే స్థలంలో కార్మిక కమిటీ హాల్ నిర్మాణం కోసం కృషి చేస్తానని తెలిపారు.

# మత్తు పదార్థాలు సేవించడం చట్టరీత్యా నేరం




## న్యాయమూర్తి క్షమా దేశ్ పాండే

వరంగల్ లీగల్: డిసెంబర్ 19:మేజర్ న్యూస్ (సూర్య) మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు సేవించడం, కలిగి ఉండడం చట్టరీత్య నేరమని హనుమకొండ జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి ,న్యాయమూర్తి క్షమ దేశ్ పాండే అన్నారు. జాతీయ న్యాయ సేవా సంస్థ ఆదేశాల మేరకు మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నిషేధం పై హనుమకొండ భీమారం లోని శివాని జూనియర్ కళాశాలలో గురువారం న్యాయ విజ్ఞాన సదస్సును కళాశాల విద్యార్థులకు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణతో తమ అభివృద్ధి లక్ష్యంగా ఎంచుకొని ముందుకు సాగాలని తద్వారా విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధి పథంలో ఉంటుందని అన్నారు. మత్తు పదార్థాలు వాడటం వల్ల ఆరోగ్య సమస్యలు, సాంఘిక పరమైన సమస్యలు వస్తాయని, వాటి ప్రభావం తల్లిదండ్రులపై, దగ్గరి బంధువులపై చెడు ప్రభావం చూపుతుందన్నారు. అందువల్ల విద్యార్థులు మాదకద్రవ్యాలు మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాన్ని, హాని గుర్తించి వాటికి దూరంగా



ఉండాలన్నారు. మంచి భవిష్యత్తును ,లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే దిశగా కష్టపడాలని అన్నారు. ఈ క్రమంలో మత్తు పదార్థాల, మాదకద్రవ్యాల పై హాని కలిగించే లఘు చిత్రాన్ని విద్యార్థులకు ప్రదర్శించి డ్రగ్స్ వల్ల కలిగే హాని గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సి.ఐ. బి.రవిందర్, ఎస్. ఐ. ఏం.రాజు, కళాశాల డైరెక్టర్ వి.చంద్రమోహన్, కళాశాల ప్రిన్సిపల్ పి. రాజిరెడ్డి, ఆద్యాపకులు, సిబ్బంది పాల్గోన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్ ను లక్షలు వెచ్చించి లక్షణంగా వదిలి వేసె




## సౌకర్యాలులేక రోడ్లవెంబడిప్రయణికులు
## ఆర్టిసి అధికారులు పట్టించుకున్నదాఖలాలేవి?

తాడ్వాయి డిసెంబర్19 మేజర్ న్యూస్ సూర్య: మండలకేంద్రమైన తాడ్వాయిలోని ఆర్టిసి బస్టాండు ఆగమాగంగా మారింది. ప్రయణికులకోసం ప్రభుత్వం లక్షలను వెచ్చించి ఆర్టీసి ద్వార నిర్మించింది. ఈ బస్టాండులొ ప్రయణికులకు తాగునీరులేదు బస్సులు దిగిన ప్రయణికులు తాగునీళ్లకోసం బస్టాండు వెంబడిగల హోటళ్లవద్దకు వెల్లి దాహంతీర్చుకుంటున్నారు. మరు గుదొడ్డిపై పెద్దచెట్టుపడింది. తలుపు లను దొంగలుచోరిచేశారు. చేతిపంపు పనిచేయడంలేదు. ప్రయణికులు ఇబ్బందులు పడుతున్నరు. పట్టించుకున్న నాదుడేకరువైనాడని వాపోతున్నారు.కోట్రోలర్ ను నియమించలేదు. బస్టాండుకు బస్సులురావడం,రోడ్డువెంబడి ప్రయణికులు, గంటలతరబడి మూట ముల్లె పట్టుకుని, పిల్లాపాపలతొ నిలబడిఉంటున్నారు. ఆర్టీసి అధికారుల నిర్లక్షం మూలంగ ప్రభుత్వం ప్రయణికులు కోసం లక్షలాది రూపాయలను వెచ్చించి నిర్మించిన బస్టాంటు ఆగమాగంగా మారిందంటున్నారు. ఇప్పటికైన ఆర్టిసి అధికారులు చర్యలుచేపట్టి బస్టాండును ప్రయణికులకు దోహదప



డేవిదంగా చూడాలని కోరుతున్నారు.మండలం పరిదిలొని గ్రామాలలో గలవందలాది మంది విద్యార్థులు,రైతులు మహిళలు ప్రతిరోజు మండలకేంద్రానికి వస్తారు. సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు.

# భారత రాజ్యాంగానికి మొదటి విలన్ బీజేపీ..రెండో విలన్ కాంగ్రెస్

## అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు ఖండిస్తున్నాం
## అంబేద్కర్ విగ్రహాల వద్ద నీలి జెండాల ప్రదర్శన చేపడతాం
## అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి
## ఆదివాసీ గిరిజన తోటి తెగ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గుర్రం రఘు

గీసుగొండ డిసెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య): పార్లమెంట్ వేదికగా రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు ఆదివాసీ గిరిజన తోటి తెగ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గుర్రం రఘు తెలిపారు.గురువారం జిల్లా ఆదివాసి తోటి తెగ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాజకీయ నాయకుడని,ఆయనకు ఎవరు సాటిరారని,అంబేద్కర్ రాజకీయ మేధావి అని కొనియాడారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అంబేద్కర్ పేరును అంతం చేయడానికి అమిత్ షా కంకణం కట్టుకున్నాడని మండిపడ్డారు. భారత రాజ్యాంగానికి మొదటి విలన్ బీజేపీ ఐతే,రెండవ విలన్ కాంగ్రెస్ పార్టీ అని,మూడవ విలన్ సోషలిస్టులూ, కమ్యూనిస్టులు,అగ్ర వర్ణ, ఆధిపత్యంలో ఉన్న ప్రతి పార్టీ,ప్రతి సంస్థ అంబేద్కర్ కు, భారత రాజ్యాంగానికి బద్ధ శత్రువులని అన్నారు.కేంద్ర హోంమంత్రి అమిత్ షా అంబేద్కర్ పేరును అవమానిస్తూ పార్లమెంట్ లో మాట్లాడడం భారత జాతి మొత్తాన్ని అవమానించడమేనని,కేంద్ర హోంమంత్రి మాటల్లో అహంకారం కనిపిస్తుందని అన్నారు. క్షమాపణలు చెప్పిన వదిలే ప్రసక్తి లేదని తెలిపారు.



అంబేద్కర్ లేక పోతే నువ్వు ఎవరూ? అమి త్ షా అని ప్రశ్నించారు. కేంద్ర హోంశాఖ మంత్రిగా పదవిలో ఉన్నావంటే దానికి కారణం బాబా సాహెబ్ అంబేద్కర్ పెట్టిన బిక్షేనని అది గుర్తుపెట్టుకోని మాట్లాడాలని పేర్కొన్నారు. ఇలాంటి మనువాదుల్ని ఎన్నుకోవడం బహుజన ప్రజలుగా సిగ్గు పడుతున్నారని అన్నారు.పార్లమెంట్ లో రాజ్యాంగ కర్తనే అవమానించడం 1989 అట్రాసిటీ చట్టం ప్రకారం నేరం అవుతుందని, అంబేద్కర్ ను కాంగ్రెస్ అవమానించిందనే అనే నెపంతో అంబేద్కర్ ను ద్వేషించడం వరకు వెళ్ళడం భారతదేశ ప్రజాస్వామ్య లౌకిక వాద భావజాలం మీద గొడ్డలివేటాన్నారు. మరోసారి ఇలాంటి చర్య జరగకుండా ఉండాలంటే వెంటనే హోం మంత్రి రాజీనామ చెయ్యాలని, ఇప్పటికైనా ప్రధానమంత్రి బీజేపీ పార్టీ నుండీ తక్షణమే తప్పించాలని ఆదివాసీ తోటి తెగ డిమాండ్ చేస్తుందని,అన్ని విపక్షాలకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు.దేశ వ్యాప్తంగా రాజ్యాంగ పరిరక్షణ దినం పాటించాలని,అంబేద్కర్ విగ్రహాల దగ్గర నీలి జెండాల ప్రదర్శన చేపట్టాలని ఆదివాసీ సమాజానికి ఆయన పిలుపునిచ్చారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

## ప్రోగ్రెస్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వినయ్



భూపాలపల్లి రూరల్ డిసెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య: విద్యాశాఖ సమగ్ర శిక్షలో కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను గత 12 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దతు తెలిపిన ప్రోగ్రెసివ్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా .ఈ సందర్భంగా నిరవధిక సమ్మె చేస్తున్న ఉద్యోగులను ఉద్దేశించి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పసుల వినయ్ కుమార్ మాట్లాడుతూ విద్యా శాఖలోని సమగ్ర శిక్ష మన రాష్ట్రంలోని విద్యారంగా అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న ప్రతి కార్యక్రమంలో మా వంతు అండదండలతో వాళ్ల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటాలు చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సామగ్రశిక్ష ఉద్యోగుల సమస్యను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రెషన్ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు శనిగారపు సుమన్, బొట్ల సురేందర్, వేల్పుగొండ హరీష్ సమగ్ర శిక్ష ఉద్యోగులు తోకల వేణు ఎండి చాంద్ పాషా, కే.రాజయ్య ,సిహెచ్ సునీత ,చంద్రకళ, నిర్మల, నరేష్, శ్రీనివాస్, తిరుపతి, ప్రసాద్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# లలిత క్యాంటీన్ టీ స్టాల్ ప్రారంభించిన డాక్టర్ లలితాదేవి డాక్టర్ రాజేశ్వర ప్రసాద్



పరకాల రూరల్ డిసెంబర్ 19 మేజర్ న్యూస్ : పరకాల మండలం కామారెడ్డిపల్లి గ్రామ శివారులోని లలిత కన్వెన్షన్ హాల్ ముందు లలిత క్యాంటీన్ టీ స్టాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం దుంపేటి నాగరాజు బిల్డర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లలితా సంస్థల అధినేతలు డాక్టర్ లలితాదేవి. డాక్టర్ రాజేశ్వరప్రసాద్. హాజరై లలిత క్యాంటీన్ టీ స్టాల్ ప్రారంభించారు. అనంతరం నాగరాజు డాక్టర్ దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ ప్రారంభోత్సవంలో వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు మద్దతు తెలిపిన అధికారులు, పలు సంఘాలు




భూపాలపల్లి రూరల్ డిసెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య: విద్యాశాఖ సమగ్ర శిక్షలో కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను గత 12 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఎంఈఓ లు సంజీవరెడ్డి, ప్రకాష్ బాబు,-డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐతే తిరుపతి, సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడి సతీష్ రెడ్డి , ప్రోగ్రెసీవ్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పసుల వినయ్ కుమార్ దీక్షలకు సంఘీభావం తెలిపి మద్దతుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరవధిక సమ్మె చేస్తున్న ఉద్యోగులను ఉద్దేశించి అధికారులు, నాయకులు మాట్లాడుతూ విద్యా శాఖలోని సమగ్ర శిక్ష మన రాష్ట్రంలోని విద్యారంగా అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని అంతేకాకుండా ఈ సమగ్ర శిక్షలో సుమారు 18 సంవత్సరాల నుండి 19600 మందికి పైగా ఉద్యోగులు పాఠశాల విద్య యొక్క మెరుక్ కోసం కృషి అందిస్తున్నారు వాళ్లలో ఆర్థికంగా వెనుకబడిన వారు కూడా ఉన్నారు. వాళ్ల యొక్క స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులరైజ్ చేయాలని, తక్షణమే పేస్కేల్ అమలు చేయాలి డిమాండ్ చేశారు.వారిక్ సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటాలు చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ప్రోగ్రెషన్ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు శనిగారపు సుమన్, బొట్ల సురేందర్, వేల్పుగొండ హరీష్ ,సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎండి చాంద్ పాషా, తోకల వేణు, కే రాజయ్య, సిహెచ్ సునీత, చంద్రకళ, నిర్మల,నరేష్, శ్రీనివాస్, తిరుపతి, ప్రసాద్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# ఏబిసిడి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

**ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజేశేఖర్ మాదిగ**

గీసుగొండ డిసెంబర్19 మేజర్ న్యూస్ (సూర్య): ఏబిసిడి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ డిమాండ్ చేశారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హల్ లో రిటైర్డ్ హైకోర్టు జడ్జి కమిషన్, ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కమిషన్ జస్టిస్ షమీం అక్తర్ కు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ,శాయంపేట హవేలీ మాజీ ఎంపిటిసి కాయిత బిక్షపతి వినతి పత్రం అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఏబిసిడి కి అనుకూలంగా మద్దతిస్తూ ఏబిసిడి వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని అందులో మాదిగల సమాజానికి,వారి జనాభా తమాషా ప్రాతిపదికన విద్యా, ఉద్యోగ, ఇతర రంగాలలో సముచిత స్థానం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాదిగ నాయకులు, ఉప కులాల నాయకులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఏ.ఎన్.ఎం లందరిని యధావిధిగా రెగ్యులర్ చేయాలి.!

**డిఎంహెచ్ఓ కార్యాలయం ముందు 48 గంటల నిరసన**

**వంటావార్పు చేసి కార్యాలయం ముందే నిద్రపోయిన ఏఎన్ఎంలు**

**పరీక్ష లేకుండా రెగ్యులర్ గా నియమించాలి**

హనుమకొండ, డిసెంబర్ 19 , మేజర్ న్యూస్ సూర్య: వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలు,ఈ.సీ.ఎ ఎన్. ఎంలు, ఆర్బన్ హెల్త్ సెంటర్స్ ఏ.ఎన్.ఎంలు, వైద్య విధాన పరిషత్ ఏఎన్ఎంలు, హెచ్.ఆర్డి ఏఎన్ఎంలు ఇతర అన్ని రకాల ఏ.ఎన్.ఎంలను రాత పరీక్ష లేకుండ యధావిధిగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు వరంగల్ లోని డి ఎం హెచ్ ఓ కార్యాలయాల ముందు 48 గంటల నిరసన కార్యక్రమంలో భాగంగా వంట వార్పు చేసి కార్యాలయం ముందు నిద్రపోవడం జరుగుతుంది ,అందులో భాగంగా హనుమకొండ,వరంగల్ జిల్లాల వైద్య, ఆరోగ్య శాఖ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినట్లు వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర నేత, తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాద నాయక్ తెలిపారు. గురువారం రోజున తెలంగాణ వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ పిలుపు మేరకు వరంగల్ లోని డి ఎం హెచ్ ఓ కార్యాలయం ముందు జరిగిన 48 గంటల నిరసన కార్యక్రమంలో పాల్గొన్న యాద నాయక్, జే సుధాకర్ మాట్లాడుతూ... వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఏ.ఎన్.ఎంలు 24 సంవత్సరాల నుండి రెగ్యులర్ కాకపోవడం అత్యంత దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు,గత 24 సంవత్సరాలుగా సమస్యల పరిష్కారానికి వివిధ రూపాల్లో ఆందోళన పోరాటాలు,నిరవధిక సమ్మెలు చేసిన ప్రభుత్వం నేటికీ రెగ్యులర్ చేయకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు,గతంలో సమ్మె సందర్భంగా ఏఎన్ఎంల న్యాయమైన సమస్యల పరిష్కారానికి రాష్ట్రప్రభుత్వం తేది:02-09-2023న ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసిందని,ఈ కమిటీ ఏఎన్ఎంలతో చర్చించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి ఇవ్వాలని ఉన్న ఆ కమిటీ రిపోర్ట్ లేకుండ రాత పరీక్ష తేదీ ప్రకటించడం వెనుకాల ఉన్న అంతర్యామేమిటని అన్నారు,రాత పరీక్షను వాయిదా వేయాలని రాష్ట్రవ్యాప్తంగాకాంట్రాక్ట్ పద్దతిలో పనిచేస్తున్న 6,500 మంది ఏఎన్ఎంలు డిమాండ్ చేస్తున్నారని అందులో భాగంగానే ఈరోజు రాష్ట్రంలోని 33 జిల్లాల ముందు 48 గంటల నిరసన కార్యక్రమాలు జయప్రదంగా జరుగుతున్నట్లు




యాద నాయక్ తెలిపారు,ప్రభుత్వం బేషజాలకు పోకుండా వెంటనే రాత పరీక్షను వాయిదా వేయాలని లేనియెడల నిరవధిక సమ్మె చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ నాయకులు జే సుధాకర్, శ్రీనివాస్, సుజాత,సరోజ చంద్రకళ,ప్రభావతి, సాంబలక్ష్మి,మంజుల,పుష్పలత,విజయ కవిత, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శివాలయం మండల పూజ







ఆత్మకూర్, డిసెంబర్ 19, (సూర్య న్యూస్): ఆత్మకూరు మండల కేంద్రంలోని శ్రీ మహాదేవ స్వామి ఆలయం లో పునః ప్రతిష్ట కార్యక్రమం అనంతరం 41 రోజులకు గురువారం మండల పూజ కార్యక్రమాన్ని వేద మంత్రోచ్చారణ ల మధ్య ఘనంగా నిర్వహించారు. మహా గణపతి పూజ , పుణ్యాః వాచనం, మంటపారధన, మహా రుద్ర నవగ్రహ సహిత హోమం, 108 కలశ సహిత రుద్ర నమక చమక సహిత మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం , మహా దర్శనం , మహాదాశీర్వచనం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలను వేద పండితులు ఘనంగా నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు వచ్చునూరు రవీందర్ శర్మ, శ్రావణ్ శర్మ లు, వేద పండితులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నిర్మాణరంగ శ్రామిక మహిళలకు రుణాలు ఇవ్వాలి




## బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ డిమాండ్

రేగొండ,డిసెంబర్ 19,మేజర్ న్యూస్ (సూర్య): నిర్మాణ రంగంలో పనిచేసే శ్రామిక మహిళలకు వ్యక్తిగత బ్యాంకు రుణాలు ఇవ్వాలని బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి డిమాండ్ చేశారు.రేగొండ మండల కేంద్రంలోని నిర్మాణ రంగంలో పనిచేసే శ్రామిక మహిళలకు సంక్షేమ బోర్డులో ఉండే సంక్షేమ పథకాలతో పాటు వ్యక్తిగత బ్యాంకు రుణాలు ఇవ్వాలని మండల కేంద్రంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొడుదుల వెంకటేష్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండారి లావణ్య లు పాల్గొని మాట్లాడుతూ... భవన నిర్మాణ రంగంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న శ్రామిక మహిళలు సుమారు 15 వేల మందికి పైచిలుకుగా నమోదైనట్లు పేర్కొన్నారు. వీరికి భవన నిర్మాణ పనులు చేస్తేనే తప్ప కుటుంబం గడిచే పరిస్థితి లేదని,పనులు లేకపోతే పస్తులు ఉండే పరిస్థితి ఎదురవుతుందని అన్నారు. అందుకోసం జిల్లా వ్యాప్తంగా నిర్మాణా రంగంలో పనిచేస్తున్న మహిళా శ్రామికులకు బ్యాంకు రుణాలు ఎలాంటి షరతులు లేకుండా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రామిక రంగంలో పనిచేస్తున్న మహిళా సమస్యలన్నీటిని ప్రభుత్వం దృష్టికి, స్థానిక జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి బ్యాంకు రుణాలు అందే విధంగా బ్యాంకర్స్ కి కలెక్టర్ ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులకు 365 రోజులు పనులు దొరికే పరిస్థితి లేదని,దాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నిర్మాణ రంగ శ్రామిక మహిళలకు చేదోడువాదోడుగా ఉండే విధంగా కృషి చేసినట్లు అవుతుందని అందుకోసం బ్యాంకు రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుందన్నారు. వ్యక్తిగతంగా శ్రామిక రంగంలో పనిచేసే మహిళలు లేబర్ కార్డు,ఈ శ్రం కార్డు,ఆధార్ కార్డ్ ,రేషన్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ వివరాలతో ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు రుణాలు అందించే విధంగా ప్రభుత్వం మహిళా రంగానికి కృషి చేయాలని కమిటీ డిమాండ్ చేయడం జరిగింది.

లేనిపక్షంలో బిఓసి జిల్లా ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలకు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుద్దాల వీరలక్ష్మి ,శ్రీపతి మమత ,శ్రీపతి కళ్యాణి ,శ్రీపతి అనిత గునిగంటి స్వర్ణలత,అనసూర్య తదితరులు పాల్గొన్నారు.



## రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

రేగొండ,డిసెంబర్ 19,మేజర్ న్యూస్ (సూర్య): మండలంలో అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎన్ సందీప్ కుమార్ తెలిపారు. గురువారం మండలంలో పోలీసులు గస్తీ నిర్వహిస్తుండగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని విచారించారు. ఇసుక తరలింపునకు ఎలాంటి అనుమతి పత్రాలు లేవని గుర్తించినట్లు తెలిపారు. వాహనదారులు హరిబాబు, సమ్మయ్య లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## గుళ్ళలో దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

గీసుగొండ డిసెంబర్19 మేజర్ న్యూస్ (సూర్య) గుళ్ళో హుండీలను పగలగొడుతూ దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని గీసుగొండ పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా నిందితుడికి సంబంధించిన వివరాలను సీఐ ఎ.మహేందర్ వెల్లడించారు..హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం, వంగపల్లి గ్రామానికి చెందిన కోలిపాక రాజు అలియాస్ సొల్లు రాజు అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా గుళ్ళో దొంగతనాలకు పాల్పడుతున్నాడని,కమలాపూర్,గీసుగొండ,ముల్కనూర్ మండలాల్లోని గుళ్ళో ఉన్న హుండీలను పగలగొడుతూ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు.వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని గొర్రెకుంట,కట్టమల్లన్న గుడి పక్కన ఉన్న రేణుక ఎల్లమ్మ గుడిలో రాత్రి సమయంలో గుడి తాళములు పగలగొట్టి గుడిలోని అమ్మవారి బంగారు ముక్కుపుల్ల, ముక్కు పోగు, వెండి ముక్కు పుడక, వెండి చంద్రవం కబొట్టు, వెండి చేతి కడెంలను దొంగిలించినట్లు తెలిపారు.ఊకల్ క్రాస్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా పోలీసులను చూసి నిందితుడు పారిపోతుండగా పట్టుకొని విచారించగా గుళ్ళో దొంగత నాలకు పాల్పడుతున్నట్లు తెలిపినట్లు సీఐ పేర్కొన్నారు. నిందితుడి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ పై

# అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు



### కేంద్ర హోం మంత్రి అమిత్ షా..

### దేశానికి భేషరతుగా క్షమాపణ చెప్పాలి

### ఏజెన్సీ దళిత సంఘాల ఐక్యవేదికవేదిక

తాడ్వాయి డిసెంబర్18 మేజర్ న్యూస్ సూర్య: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని,అమిత్ షా ను కేంద్ర ప్రభుత్వం మంత్రివర్గం నుంచి వెంటనే తొలగించాలని ఏజెన్సీ దళిత సంఘాల ఐక్యవేదికవేదిక అధ్యక్షులు దుర్గం రమణయ్య డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా దుర్గం రమణయ్య మాట్లాడుతూ మంగళవారం జరిగిన పార్లమెంటు,రాజ్యసభ సమావేశాల్లో రాజ్యాంగం 75వ వార్షికోత్సవం, జమిలి ఎన్నికలపై అమిత్ షా ప్రసంగం చేస్తూ ఇటీవల అందరికీ అంబేద్కర్ పేరు ఉచ్చరించడం ఫ్యాషన్ అయిపోయిందని, అంబేద్కర్ బదులు దేవుడిని తలుచుకొని ఉంటే స్వర్గంలో చోటు దక్కేది అని వ్యంగ్యంగా మాట్లాడడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. అమిత్ షా కి రాజ్యాంగంపై నమ్మకం లేదని,వారు మన సంస్కృతి గురించి మాట్లాడుతుంటారని విమర్శించారు.అమిత్ షాకు మద్దతుగా ప్రధాని మోడీ ఆరు పోస్టులు పెట్టారని,అంత అవసరం ఏముందని ప్రశ్నించారు. ఎవరైనా అంబేద్కర్ గురించి తప్పుగా మాట్లాడితే, అలాంటి వ్యక్తిని కేబినెట్ నుంచి తొలగించాలి,కానీ వారిద్దరూ స్నేహితులు కనుక ఒకరి పాపాలకు మరొకరు మద్దతు ఇస్తున్నారని అన్నారు. అమిత్ షా కు ఎంత ధైర్యం. భారత రాజ్యాంగ సృష్టికర్త.డాక్టర్ అంబేద్కర్ నే అవమానిస్తారా?.. దేశ ప్రజలకు అమిత్ షా బేషరతుగా క్షమాపణలు చెప్పాల్సిందేనని అన్నారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే అమిత్ షాను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని.

డిమాండ్ చేశారు.ఈ భూమి ఉన్నంత కాలం డాక్టర్ అంబేద్కర్ ఈ దేశ ప్రజలకు ప్రజలకు స్ఫూర్తిదాత అని కొనియాడారు.డాక్టర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం దేశ ప్రజలకు పవిత్ర గ్రంథం తో సమానమని,ఆయన గురించి అంత అవమానకరంగా మాట్లాడిన అమిత్ షాతో దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పించకపోతే దేశ వ్యాప్తంగా ప్రజా సంఘాలు ఆందోళనలకు ఉద్యమాలకు దిగుతాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బండారు చంద్రయ్య,దానక నరసింహారావు,లంజేపెల్లి నర్సయ్య,చల్లూరి లక్ష్మయ్య,భూపతి జనార్దన్,దాసరి కృష్ణ, కొత్తపేట శ్రీరాములు, చౌగాని రఘు, గాంధార్ల రమేష్,కుమ్మరి శేషి బాబు, తదితరులు పాల్గొన్నారు.

# కాకతీ కదన భేరి విజయవంతం చేయండి




### సీపీఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి దిల్షాద్

భూపాలపల్లి రూరల్ డిసెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి మండలం జంగేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ కాకతీయ కథన బేరి గోడపత్రికను పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలువేరు అశోక్ టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సేవా నాయక్ సిపిఎస్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి దిల్షాద్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎండి దిల్షాద్ మాట్లాడుతూ ఇటీవల కేంద్ర మంత్రి వర్గం యూపీఎస్ విధానం ను ఆమోదం తెలపిందని, ఏప్రిల్ 1 2025 అమలు చేయనున్న ఏకీకృత పెన్షన్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ డిసెంబర్ 22న ఉద్యోగ ఉపాధ్యాయుల తో వరంగల్ జిల్లా కేంద్రంగా భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సభను విజయవంతం చేయాలని వారు ఉద్యోగులను పిలిపించారు .

ఈ కార్యక్రమంలో కోశాధికారి రంగరాజు, టౌన్ సెక్రెటరీ టి స్వామి, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు నరేష్ ,అనిల్ ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించమంటే

## అరెస్టులు చేస్తారా

### జీఎంపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగయ్య



భూపాలపల్లి రూరల్ డిసెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య: గొర్ల కాపర్లు సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు బయలుదేరిన గొల్ల కాపరులను అరెస్టు నిర్బంధించడాన్ని గొర్రెలు మేకల పెంపకంధాల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాడబోయిన లింగయ్య తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు గొర్ల కాపరులకు రెండు లక్షల నగదు బదిలీ చేస్తామని ఇచ్చినహామీలను అమలు చెయ్యాలని డిమాండ్ చేస్తు చలోహైదరాబాద్ ఇందిరా పార్క్ ముందు జరగనున్న ధర్నా సందర్భంగా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గొర్రె అనిల్ కుమార్,మరి నరేష్,యాదన్ల మహేష్,మర్రి అశోక్,శివకుమార్, బయలుదేరిన గొర్ల మేకల పెంపకం దారుల సంఘం నాయకులకు అరెస్టు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. సమస్యల పరిష్కరించకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు.

### అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు ఖండిస్తున్నాం

**- రాజ్యాంగ పరిరక్షణ సమితి కన్వీనర్ జన్ను రవి**



ములుగు రూరల్ , డిసెంబర్ 19 ( మేజర్ న్యూస్ సూర్య) : రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు హేయనియమని భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి కన్వీనర్ జొన్న రవి అన్నారు. ములుగు లోని బస్టాండ్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహం ఎదుట కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జన్ను రవి మాట్లాడుతూ.. భారత పార్లమెంటులో అంబేద్కర్ పై అమిత్ షా అనుచిత వాక్యాలు చేయడం గర్హనీయమన్నారు. ప్రపంచ మేధావిని అవమానపరచడం సిగ్గుచేటని, రాజ్యాంగం ద్వారా ఎన్నుకోబడ్డ అమిత్ షా ప్రజలకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి కో కన్వీనర్ నదునూరి రమేష్, అంబేద్కర్ సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు కనకం దేవదాసు, ఎల్ హెచ్ పిఎస్ జిల్లా నాయకులు పోరిక రాహుల్ నాయక్, మట్టవాడ తిరుపతి, ఓరుగంటి అనిల్, హర్షం రఘు, పోరిక శ్యామల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## ఏఐసీటీయు రాష్ట్ర సర్వసభ్య సమావేశం కరపత్రాల ఆవిష్కరణ



కేసముద్రం,డిసెంబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల కేంద్రంలో జనవరి 5వ, తేదీన జరుగనున్న ఏఐసీటీయు రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం విజయవంతం చేయాలని కోరుతూ గురువారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో కరపత్రాలు ఆవిష్కరించా రు.అనంతరం ఏఐసిటి యు జిల్లా అధ్యక్షులు కంచ వెంకన్న మాట్లాడు తూ.. కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు అసంఘటిత రంగ కార్మికుల సమస్యలపై ఏమాత్రం పట్టింపు లేనట్లుగా వ్యవహరిస్తు న్నాయని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా చేసి హక్కులు లేకుండా కేంద్రం చేస్తే ,రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి దారులకు అనుకూలంగా ఉంటున్నదని,కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఏమీ పట్టించుకోవడంలేదని అన్నారు.అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కాని, సమగ్ర చట్టం చేయాలని గాని ఈ పాలకులకు లేదని కంచ వెంకన్న అన్నారు. ఇటువంటి తరుణంలో భవిష్యత్తు పోరాటాలు రూపకల్పన చేయడానికి ఈ రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేశామని, ఈ సమావేశాన్ని విజయ వంతం చేసేందుకు ప్రజలు ఆర్థిక,హార్దిక సహాయ సహకారాలు అందించా లని కంచ వెంకన్న కోరారు.ఈ కార్యక్రమంలో వేల్పుల వెంకన్న,దారావత్ వీరన్న,జి.సాలయ్య,సామ శ్రీనివాస్ రెడ్డి,బానోత్ కిషన్, సోమారపు యాకయ్య,ఆది లక్ష్మణ్, నేరడ వీరస్వామి,ఆంగోత్ బీల్య,మీరా సాబ్, ఉపేందర్, వెన్ను వెంకన్న, వాంకుడోత్ దేవా తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి హాకీ ఎంపిక పోటీలు





కేసముద్రం,డిసెంబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య): డివైఎస్ఓ మహబూబాబాద్ ఆదేశాల మేరకు గురువారం కేసముద్రం స్టేషన్ జిల్లా పరిషత్ హైస్కూల్ నందు సీఎం కప్ 2024 జిల్లా స్థాయి హాకీ ఎంపిక పోటీలను నిర్వహించినట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్,హాకీ ఇంచార్జ్ కొమ్ము రాజేందర్ తెలిపారు. ఈ ఎంపిక క్రీడలకు కేసముద్రం ఎంపీడీవో జె.క్రాంతి ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనంతరం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఈ క్రీడలను నిర్వహిస్తున్నదని, రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీ,యంగ్ ఇండియా ,ఫిజికల్ ఎడ్యుకేషన్ లాంటి సంస్థలను నెలకొల్పు తుందని,క్రీడాకారులు వీటిని సద్వినియోగం చేసుకొని ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని అన్నారు. ఈ ఎంపిక పోటీలలో జిల్లా వ్యాప్తంగా సుమారు 60 మంది క్రీడాకారులు పాల్గొన్నారని వ్యాయామ ఉపాధ్యాయులు రాజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందెల రాజు, ఉప్పరపల్లి పిఈటి సుంకరి రవి, పాఠశాల ఉపాధ్యాయులు గంగుల శ్రీనివాస్, నర్సింహారెడ్డి, సత్యనారాయణ, కుమారస్వామి, శ్రీనివాస్, హాకీ కోచ్ ప్రవీణ్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# మన్నెంలో మహా ఘనుడు

### నిరుపేదలకు బట్టల పంపిణీ

### అల్లూరి సీతారామరాజు జిల్లాలో నిరుపేదలకు సహాయం

### పి డి ఎస్ ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ను అభినందించిన పెద్దాడ యోహాను



కేసముద్రం,డిసెంబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య):మన్యంలో మహా ఘనుడు ప్రోగ్రామ్ ద్వారా రెండు సంవత్సరాలుగా అటవీ ప్రాంతంలోని మారుమూల గ్రామాలలో నిరుపేదలకు పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పెద్దడ యోహాను ఆధ్వర్యంలో అధ్యక్ష కార్యదర్శులు బనిశెట్టి వెంకటేష్ విజయలు విద్యార్థులకు,అక్కడి నిరుపేద ప్రజలకు,బట్టలు, దుప్పట్లను, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్ అందిస్తూ, సహాయ సహకారం చేస్తూ ఉండగా బుధవారం అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అడ్డతీగల మండలం కొట్లాడా లోతు వారి వీధి 10 గ్రామాలలో సంచరిస్తూ అక్కడి ప్రజలకు కావలసిన సహకారాలు అందిస్తూ శుభ్రత మంచినీటిని వేడి చేసుకుని తాగడం, మత్తు పానీయాలకు దూరంగా ఉండటం,వివిధ అభివృద్ధి కార్యక్రమాలు వాళ్ళ ని చైతన్య పరుస్తూ వారికి దుప్పట్లు,టీషర్ట్స్,బట్టలను అందజేశారు. ఈ సందర్భంగా యోహాన్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్న బనిశెట్టి విజయ,వెంకటేష్ దంపతులను అభినందిస్తూ వీరిని ఆ దేవుడు దీవించాలని అన్నారు.సంస్థ ప్రతినిధులు బనిశెట్టి వెంకటేష్ విజయ మాట్లాడుతూ..ఆ దేవుని దయ ప్రజల దీవెనలు మాకు ఎల్లప్పుడు కావాలని ,మేము ప్రపంచమంతా దేవుని దయతో సేవా కార్యక్రమాలు చేపడతా మని, ప్రజలను చైతన్య పరుస్తూ మత్తు పానీయాలకు దూరం చేస్తూ,శుభ్రతను , సత్ప్రవర్తనను అలవాటు చేయడం చీకటిలో నుండి వెలుగులోకి నడిపించడమే మాధ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో శైలేష్, అరవింద్, జయరాజ్, సామెల్, కిరణ్ ,బాలకృష్ణ, రంపచోడవరం సాగర్, దివ్య, జాన్ ,జయశ్రీ, గ్రేసీ, జ్యోతి ,దివ్య,జాన్ తదితరులు పాల్గొన్నారు.

# కల్వల గ్రామంలో ఇంటింటికి సీపీఎం



కేసముద్రం, డిసెంబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని కల్వల గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి తాడబోయిన లింగమ్మ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న మాట్లాడుతూ.. ఒక్కటి, రెండు,మూడు,నాలుగు వార్డులలో ఇంటింటి సర్వే నిర్వహించగా ఆయా వార్డులలో సైడ్ కాలువలు లేక మురికి నీరంతా రోడ్లపైకి రావడంతో దోమలు పెరిగి ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారని అన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి వీధిలైట్లు, సీసీ రోడ్లు, సైడ్ కాలువలు నిర్మించాలని కోరారు. అదేవిధంగా గత టిడిపి ప్రభుత్వంలో 2003లో ఇల్లు లేని 70 మంది నిరుపేద కుటుంబాలకు ఇంటి స్థలాల పట్టాలు అందజేశారు కాని ఇండ్లు నిర్మించలేదన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో కూడా 2023లో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం శిలాఫలకాలు వేసి ఇండ్లు నిర్మించడం విస్మరించి నారని,రాజకీయ నాయకులు ఓట్ల దండుకోవడం తప్ప ప్రజా సమస్యలు పరిష్కరించ లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇందిరమ్మ రాజ్యంలో నైనా ఇల్లు లేని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుపేదలను గుర్తించి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిగా అమలు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మోడెం వెంకటేశ్వర్లు తాడబోయిన శ్రీశైలం, అల్పగొండ సావిత్ర, జల్లే జయరాజ్, సోమారపు ఎల్లయ్య, చంద వెంకన్న, సిపిఎం పార్టీ గ్రామ కమిటీ సభ్యులు సుంకరి వెంకన్న, పోతర బోయిన ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ క్యాస్ట్ కుల గణన పూర్తి చేసిన తర్వాతనే రిజర్వేషన్ ఏర్పాటు చేయాలి- మాల మహానాడు



కాజీపేట డిసెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట తేజుమైయి మాల కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియాల కృష్ణ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గల ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ జస్టిస్ హకీం అత్తర్ ను కలిసి రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ వినతి పత్రము అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తేజోమయి మాలకుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మర్యాద కృష్ణ మాట్లాడుతూ తెలంగాణలో ఎస్సీ కులగణన పూర్తికాకుండానే ఏకసభ్య కమిషన్ ను నియమించడాన్ని మాల మహానాడు పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగంలో 341 ఆర్టికల్ ప్రకారము దేశంలో అన్ని రాష్ట్రాల నుండి ఎస్సీ వర్గీకరణ అభిప్రాయము సేకరించి 1/3 మెజారిటీ లో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందిన తర్వాత మాత్రమే వర్గీకరణ చేయాలని ఏక సభ్య కమిషన్ కు వినతి పత్రము అందించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లపు గోవర్ధన్, కొమ్మాలు, కొండ్ర నర్సింగరావు, తండమల్ల వేణు, పోతుల సాంబయ్య, జానపట్ల యాదగిరి, బండారి నరసింహారావు, పరుష బలరాం, మరియాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమిం అత్తర్ కి వినతి పత్రం అందజేసిన సందెల విజయ్ కుమార్

కాజీపేట డిసెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య) షెడ్యూల్డ్ కులాలలోని 59 కులాలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు వర్తింపచేయాలని ఏకసభ్య కమిషన్ ని కలిసి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ కంటెస్టెంట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో దేవేందర్ సింగ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్ కేసు కమిషన్ జస్టిస్ రామచందర్ రాజ్ నివేదిక 1997, కమిషన్ జస్టిస్ ఉష మేర నివేదిక 2008, ఆంధ్ర ప్రదేశ్ షెడ్యూల్ కులాల రిజర్వేషన్ హేతు బద్ధీకరణ చట్టం ప్రకారం 2000 సంవత్సరం, వీటి ఆధారంగా ఎస్సీలను వర్గీకరించాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీం అత్తర్ కి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాజీపేట మండలం మడికొండ గ్రామం 47వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెంట్ కార్పొరేటర్ సందల విజయ్ కుమార్ వినతి పత్రం



సమర్పించడం జరిగింది. షెడ్యూల్ కులాలలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ ఈ వినతిపత్రం సమర్పించడం అయినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కంటెస్టెంట్ కార్పొరేటర్ బస్కుల శంకర్, పసునూరి మనోహర

# కేసముద్రం కేజీబీవీ నూతన స్పెషల్ ఆఫీసర్ గా సోమలక్ష్మి



కేసముద్రం,డిసెంబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నూతన స్పెషల్ ఆఫీసర్ గా జే.సోమలక్ష్మి నియమితులయ్యారు. గతంలో ఇక్కడ స్పెషల్ ఆఫీసర్ గా పనిచేసిన నీలిమ బదిలీపై బయ్యారం కేజీబీవీకి వెళ్ళగా ఆమె స్థానంలో సోమలక్ష్మిని నియమించారు. ఈ మేరకు గురువారం నూతన స్పెషల్ ఆఫీసర్ సోమలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. నూతన ఎస్ఓకు కేజీబీవీ ఉపాధ్యాయులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన గోదాముల నిర్మాణం కోసం పాలకవర్గం తీర్మానం

**- కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ అధ్యక్షతన మొదటి కార్యవర్గ సమావేశం**

**- నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పాటు కు కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపిన పాలకవర్గం**

కమలాపూర్ డిసెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ఇటీవల కొలువుదీరిన విషయం తెలిసిందే. అప్పటినుండి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యవర్గ సమావేశం నిర్వహించలేదు. గురువారం రోజున వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ అధ్యక్షతన వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ మొదటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన పాలకవర్గం ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానం చేశారు. వ్యవసాయ మార్కెట్లో నూతన గోదాముల నిర్మాణం, రైతులు పండించిన ధాన్యం ఆరబోసేందుకు ప్లాట్ ఫారం ల నిర్మాణం, పాలకవర్గం సమావేశాలను నిర్వహించడం కొరకు సమావేశ మందిరం, మార్కెట్లో నిరంతరం పర్యవేక్షణ కొరకు సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం, తదితర అభివృద్ధి పనులను చేయటం కొరకు కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు.



అనంతరం మార్కెట్ కమిటీకి సంబంధించిన అధికారులు నూతన కార్యవర్గాన్ని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం మొదటి కార్యవర్గ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తో పాటుగా వైస్ చైర్మన్ దేశిని అయిలయ్య, కమలాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు, సింగిల్ విండో చైర్మన్ పేరాల సంపత్ రావు, మార్కెట్ కార్యదర్శి రాజు, సూపర్వైజర్ యాకయ్య, ఇటీవల నూతనంగా డైరెక్టర్లుగా ఎన్నికైన ఉరుసు తిరుపతి, సముద్రాల కృష్ణ, చకిలం దయాకర్, కిన్నెర కృష్ణమూర్తి, జనగాని శివకృష్ణ, కెత్తే విజయేందర్, ఆకినపల్లి బిక్షపతి, మిల్కూరి శ్రీనివాస్, యాకూబ్, నెగ్గుల లింగయ్య పాల్గొన్నారు.

## వంద రోజుల పనులకు ప్రజలు దరఖాస్తు చేసుకోవాలి

**-ఏ పి ఓ త్రికోవెల రామకృష్ణ**




దంతాలపల్లి డిసెంబర్19 (సూర్య మేజర్ న్యూస్ )మండలం కుమ్మరికుంట్ల గ్రామ మములో ఉపాధి హామీ పనిలో బాగంగా రైతుల ఎత్తు ఉన్న భూములను చదును చేశారు ఈ కార్యక్రమంను ఏ పిఓ త్రికోవెల రామకృష్ణ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వందరోజుల పనులకు ఫీల్డ్ ఆస్టెంట్‌లకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు ప్రతి రోజు పనులు జరుగుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆస్టెంట్ వెంకన్న,గ్రామస్తులు పాల్గొన్నారు

# ముందస్తు అరెస్టు



తరిగొప్పుల డిసెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య)కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చినప్పటినుండి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని మాల మండల అధ్యక్షులు సానాది పోశయ్య అన్నారు గురువారం రోజున ఎస్సీ వర్గీకరణ కోసం హాలోమాల చలో అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతుండగా పోలీసులు మాలలను ముందస్తు అరెస్టులు చేయడం సరికాదని తరిగొప్పుల మండల మాల నాయకులు అన్నారు మలలా యొక్క భవిష్యత్తును నాశనం చేస్తున్న రేవంత్ రెడ్డి వైఖరిని నిరసనగా రాష్ట్ర పిలుపుమేరకు చలో అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతుండగా ముందస్తు అరెస్టు చేయడం సిగ్గుచేటని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సానాది పోచయ్య మండల ఉపాధ్యక్షులు ఎండబట్ల చంద్రమౌళి గ్రామ అధ్యక్షులు గినిగంటి రవి ఉపాధ్యక్షులు గునిగంటి రాజు కుల పెద్ద ప్రభాకర్ తదితరులను పోలీసులు అరెస్టు చేశారు.

# కన్నులపండువగా జరిగిన సంకటహరచతుర్థి అభిషేక పూజలు

**భక్తులతో కిక్కిరిసిన దేవాలయం**

**శ్వేతార్కగణపతిస్వామివారి ఉత్సవమూర్తుల పల్లకి మోసిన అడిషనల్ డిసిపి ఎన్ రవి కుమార్, డీసీపీ సంజీవ్ కుమార్**

కాజీపేట డిసెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా కాజీపేట విష్ణుపురిలో కొలువై ఉన్న స్వయంభు శ్రీ శ్వేతార్కమూలగణపతి దేవాలయంలో సంకటహర చతుర్థి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మహా దధ్యోదకాభిషేకంలో భక్తులచే సేకరించబడిన 218 కిలోల పెరుగు ఉపయోగించి బ్రహ్మశ్రీ అయినవోలు రాధాకృష్ణశర్మ, సాయికృష్ణ శర్మ ఆధ్వర్యంలో అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ పూజారులు ఆనంద్ త్రిపాటి, టంటం హరిస్వామి, మనోజ్ శర్మ ,రోహిత్ శర్మ పాల్గొన్నారు. అనంతరం శ్రీ స్వామివారి ఉత్సవ మూర్తుల నగర సంకీర్తన చేయగా, ఇందులో జిల్లా ప్రముఖులు అడిషనల్ డిసిపి ఎన్ రవికుమార్, సత్యశోభ దంపతులు మరియు డిసిపి పి.సంజీవ్, హైమావతి కుటుంబ సభ్యులు, కల్చరల్ ఇంచార్జ్ తిరునగరి నరేందర్ కుటుంబ సభ్యులు శ్రీ స్వామివారి ఉత్సవ మూర్తులను పల్లకిలో పురవీధులలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు తుమ్మ శ్రీనివాస్, అమర్నాథ్, దేవులపల్లి సదానందం, కమటాల భాస్కర్, వరికోల్ సాయి, అయిత ఉమాదేవి, రాధా, అరుణ, కమాటల చందు, వెంకట సాయితేజ



భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చూసుకున్నారు. దేవాలయ సిబ్బంది మేనేజర్ రవి, అసిస్టెంట్ మేనేజర్ దుర్గం సుధీర్, శ్రీనివాస్ పద్మ తదితరులు అన్నపూర్ణ భవనములో భక్తులకు అన్నదానం చేశారు.

### పరకాల మాల మహానాడు నేతల ముందస్తు అరెస్టు



పరకాల రూరల్ డిసెంబర్ 19 మేజర్ న్యూస్: గురువారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన మాల మహానాడు నాయకులను పరకాల పోలీస్ లు ప్రివెంట్ అరెస్టు చేయడం జరిగింది. అరెస్టులో భాగంగా జాతీయ మాల మహానాడు జిల్లా యూత్ అధ్యక్షులు సుధమల్ల విష్ణు వర్ధన్ మరియు పరకాల పట్టణ అధ్యక్షులు బండారి గిరి ప్రసాద్ లు మాట్లాడుతూ స్వలాభం కోసమే కొందరు ఎస్సి వర్గీకరణ చేయాలని చూస్తున్నారు, మాల కులంలో కూడా ఆర్థికంగా వెనుకబడిన వారు ఉన్నారు, ఎట్టి పరిస్థితుల్లో ఎస్సి వర్గీకరణ జరగనివ్వం అని వారు పేర్కొన్నారు.

### ఇందిరమ్మ ఇళ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

### ఆర్డీఓ డాక్టర్ నారాయణ



పరకాల రూరల్, డిసెంబర్ 19 మేజర్ న్యూస్:ఇందిరమ్మ ఇళ్ల సర్వేను సర్వే అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని పరకాల ఆర్డీఓ డాక్టర్ నారాయణ అన్నారు. గురువారం పరకాల మున్సిపల్ 14 వ వార్డులో స్థానిక కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే తీరును ఆర్డీఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇందిరమ్మ ఇళ్ల సర్వే లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల పూర్తి వివరాలను సేకరించి యాప్ లో నమోదు చేయాలని, అవసరమైన భూమి పత్రాలు, ఆహార భద్రత కార్డు, ఇంటి యజమానురాల ఫోటో సేకరించాలని, తద్వారా యాప్ లో పొందుపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి ఇనుగాల రమాదేవి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొక్కిరాల స్వాతి, అమినా, ఆకుల అశోక్, ఆర్పీ రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

### ఏసిపిని మర్యాదపూర్వకంగా

### కలిసిన ఎంపీడీవో ఆంజనేయులు



పరకాల రూరల్ డిసెంబర్ 19 మేజర్ న్యూస్: పరకాల అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సతీష్ బాబును గురువారం పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏసిపి సతీష్ బాబు ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం నూతనంగా ఎంపీడీవోల సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన ఎంపీడీవో పెద్ది ఆంజనేయులుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పంటల సాగు పై రైతులకు అవగాహన సదస్సు





### రైతులు సమగ్ర సస్య చర్యలు పాటించాలి

### క్షేత్రస్థాయిలో మిరప తోట పరిశీలించిన

### ఉద్యాన శాస్త్రవేత్త నాగరాజు

పరకాల రూరల్ డిసెంబర్ 19 మేజర్ న్యూస్: నడికుడ మండల కేంద్రంలోని రైతు వేదిక నందు జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ వారి ఆధ్వర్యంలో రైతులకు మిరప తోటల్లో సమగ్ర యాజమాన్య పద్ధతుల పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెవిఆర్ ఉద్యాన పరిశోధనా స్థానం శాస్త్రవేత్త కత్తుల నాగరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిరప తోట సాగు చేసే రైతులు నారుమడి దశ నుండే సమగ్ర యాజమాన్య చర్యలు పాటించాలని తెలిపారు. ఇప్పుడున్న వాతావరణ పరిస్థితుల్లో నల్ల తామర పురుగు ఉధృతి తీవ్రంగా ఉండటం వల్ల ఆకుల కొసలు ఎర్రగా మారి చిగుర్లు ఎండిపోయి, కొమ్మలు ఎండిపోతూ పిందెల మీద కాయ మీద పురుగు గోకినట్లుగా లక్షణాలు కనిపిస్తున్నాయని ఇవన్నీ నల్ల తామర పురుగు వల్ల కలిగిన నష్టమని రైతులకు తెలియజేశారు. ఈ నల్ల తామర పురుగు నివారణకు తోటల్లో ఎకరానికి 40-50 నీలిరంగు జిగురు అట్టలు పసుపు రంగు అట్టలు ఏర్పాటు చేసుకోవాలని పొలం చుట్టూ రక్షక పంటగా జొన్న మొక్కజొన్న పంటలను వేసుకోవాలని రైతులకు తెలియజేశారు. బవేరియా బసియానా , లెకానిసీలియం లెకాని అనే జీవ కీటక నాశనలను పిచికారి చేయాలని సూచించారు. సిఫారసు చేయని మందులను పిచికారి చేయకూడదని దీనివల్ల పురుగు చావకుండడం మాత్రమే కాకుండా




పురుగుకి నిరోధక శక్తి పెరుగుతుందని అందువల్ల రైతులు ఉద్యాన అధికారుల సూచనల మేరకే సిఫారసు చేసిన మందులను మాత్రమే, సూచించిన మోతాదుకు మించకుండా పిచికారీ చేస్తేనే, నల్ల తామర మరియు ఇతర రసం పీల్చే పురుగులను సమర్ధవంతంగా ఎదుర్కోవచ్చని తెలియజేశారు. అనంతరం జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి వెంకటేశం , ఉద్యాన అధికారులు, రాకేష్, మధులిక, వ్యవసాయ శాఖ అధికారి జై సింగ్, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆదర్శ రైతులు నడికుడ గ్రామంలో ఉన్న నల్లతామర మరియు కొమ్మకుల్లు తెగులు సోకిన మిరప తోటలను సందర్శించి రైతులకు తగు సూచనలు చేశారు.

# వరి నారు మడి క్షేత్ర సందర్శన



### యాసంగి పంట సాగుపై అన్నదాతలకు పలు సూచనలు

### మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్

పరకాల రూరల్ డిసెంబర్ 19 మేజర్ న్యూస్: పరకాల పురపాలక సంఘం పరిధి రాజుపేట లో వరి నారు మడిని పరకాల మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ క్షేత్ర సందర్శన చేయడం జరిగింది. వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ యాసంగి లో చలి ప్రభావం నుండి నారు మడులలో నారు ఎదగక పోవటం, ఆకులు పసుపు %ఊ% ఎరుపు రంగులోకి మరియు కొన్నిసార్లు నారు చనిపోవటం వంటి వాటిపై రైతులు చేపట్టవలిసిన రక్షణ చర్యలు గురించి రైతులకు తెలిపారు. సాయంత్రం వేళలో నారుమడిలో నీరు తీసివేసి పగటిపూట వెచ్చటి నీరు పెడుతూ ఉండాలి. రోజు సాయంత్రం ఒక అడుగు ఎత్తులో వెదురు బద్దలు అమర్చి దానిమీద సన్నటి ప్లాస్టిక్ షీట్ లేదా కల్లాల పట్టాలు తో నారుమడి మీద కప్పి మరుసటి రోజు ఉదయం తీసివేయాలి. జింకు లోపం వలన ఆకులపై తుప్పు మచ్చలు ఏర్పడుతాయి. కావున జింకు సల్ఫేట్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. నారు ఆరోగ్యంగా పెరగడడానికి యూరియా వేస్తున్నప్పుడు ఒక కిలో యూరియా కి 2 గ్రాముల కార్బెండాజిమ్ ం మాంకోజెబ్ మిశ్రమ మందును కలిపి పిచికారీ చేయాలి. కాండం తొలుచు పురుగు బారినుండి కాపాడుకోడానికి కార్బోఫురాన్ 3 జి గుళికలు ఎకరాకు సరిపడే నారుమడికి ఒక కిలో చొప్పున చల్లాలి. చలి తీవ్రత ఎక్కువ ఉండి మంచు తో కూడిన వాతావరణం ఉన్నచో అగ్గి తెగులు ఆశించకుండా ముందు జాగ్రత్తగా ట్రైసైక్లేజాల్ 0.6 గ్రాములు లీటర్ నీటికి చొప్పున పిచికారీ చేయాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అహ్మద్ రజా, రైతులు సాంబయ్య, పరుశురాం, తుమ్మల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక

**నర్సంపేట మండలంలో వేగంగా సాగుతున్న సర్వే**

**31 బృందాలు, కమిటీ సభ్యుల సహకారంతో ఇంటింటి సర్వే**

**మండలంలోని 27 గ్రామ పంచాయితీలు,12971 మంది అర్జీదారులు**

**డిసెంబర్ 30 చివరి తేదీగా ప్రకటన**

నర్సంపేట, డిసెంబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల ఎంపిక శరవేగంగా కొనసాగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని వారికి రూ.5 లక్షల వ్యయంతో 400 స్క్వేర్ ఫీట్ తో నిర్మాణం చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నర్సంపేట మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం లబ్ధిదారుల ఎంపిక సర్వే వేగం పుంజుకుంది. ఇదిలా ఉండగా... గత ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ లు నిరుపేదలకు అందలేదని, ఈ ప్రభుత్వం మొదటగా స్థలం ఉండి రేషన్ కార్డు ఉన్న నిరుపేద లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు సమాచారం. నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇండ్ల నిర్మాణం చేయాలని ప్రణాళిక చేస్తున్నట్లు తెలుస్తోంది. నర్సంపేట మండలంలో 27 గ్రామపంచాయతీ పరిధిలో 12971 మంది నిరుపేదలు దరఖాస్తులు చేసుకున్నారు. ఇందులో మొదటి దశలో స్థలం ఉండి రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులు ఎంపికను 31 బృందాలతో, ఇందిరమ్మ కమిటీల సహకారంతో అధికారులు సర్వే చేస్తున్నారు. చివరి తేదీ డిసెంబర్ 30 వరకు ఉండడంతో లబ్ధిదారులను త్వరగా ఎంపిక చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. జియో ట్యాగ్ ద్వారా లబ్ధిదారుల నిర్మాణ స్థలాలను సైతం గుర్తించనున్నట్లు తెలుస్తోంది. అనంతరం గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేసి లబ్ధిదారుల్లో మొదటి ప్రాధాన్యత గల వారిని గ్రామస్తుల సమక్షంలో గుర్తించేలా ప్రణాళిక ఏర్పాటు చేసినట్లు స్పష్టం చేస్తున్నారు. గ్రామ సభలో ఎంపికైన లబ్ధిదారుల వివరాలను ఇంచార్జ్ మంత్రికి పంపించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు తెలియచేశారు.

# పంట రుణమాఫీకై ఐక్య పోరాటం చేస్తాం

**పంట రుణమాఫీకై ఐక్య పోరాటం చేస్తాం**

**- శాంతియుతరైతు కన్నీటి రిలే దీక్షకు మద్దతు తెలిపిన ప్రజా సంఘాలు**



కురవి, డిసెంబర్ 19,మేజర్ న్యూస్ (సూర్య ):రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికి పూర్తి స్థాయిలో పంట రుణమాఫీ కై ఐక్యంగా రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేస్తామని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ భీమా నాయక్, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు పేరం వీరాస్వామి, గిరిజన సామాజిక చైతన్య కమిటీ రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ నాయక్ అన్నారు. కురవిలో రైతు బేతమళ్ళ సహాదేవ్ రైతులందరికి పంట రుణమాఫీ చేయాలని కోరుతూ చేపట్టిన రైతు కన్నీటి రిలే నిరహార దీక్ష గురువారానికి 5వ రోజుకు చేరింది. ఈ దీక్షకు ఎల్ హెచ్ పి ఎస్, ఎరుకల సంఘం, వికలాంగుల సంఘాలు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.., అన్ని అర్హతలు ఉన్న రైతు సహాదేవ్ తో పాటు రైతురుణమాఫీ కానీ ఎందరో రైతులు రుణమాఫీ జరగక ఇబ్బంది పడుతూ బ్యాంకుల, అధికారుల చుట్టూతిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రూ. 2 లక్షల లోపు రైతులందరికి రుణమాఫీ చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో సుమారు 33 శాతం రైతులకు రుణమాఫీ జరుగలేదన్నారు. ప్రభుత్వం వచ్చి ఏడాది దాటినా మొదటి, రెండవ, మూడవ, నాలుగు వ విడతగా రుణమాఫీ పూర్తి చేశామంటున్నా ప్రభుత్వానికి రైతు దీక్ష కనివిప్పి అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి దళిత రైతు దీక్షతో కనివిప్పు జరిగి రాష్ట్రంలో రుణమాఫీ కానీ రైతులందరికి రుణమాఫీ చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వారు హెచ్చరించారు.కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు కిషన్ నాయక్, వికలాంగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి దారాంషోత బాలు నాయక్, బిజెపి కురవి మండల మాజీ అధ్యక్షులు బద్రి గౌడ్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు బూర్గుల ఉపేందర్ , దళిత సంఘం నాయకులు కిన్నెర మల్లయ్య, తెలంగాణ ఎరుకల సంఘం జిల్లా ఇన్చార్జి కట్ట పాపయ్య, జిల్లా సహాయ కార్యదర్శి కుంభం ప్రశాంత్, జిల్లా యూత్ అధ్యక్షులు కోట ఎల్లేష్, మహేష్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి నిమశెట్టి మహేష్, జిల్లా నాయకులు పేరం బక్కయ్య, మాల జర్నలిస్ట్ సంఘు నాయకులు బేతమళ్ల అశోక్, కొప్పుల శ్రీనివాస్, సిపిఐ గ్రామ కార్యదర్శి తురక రమేష్, ఉద్యమకారుడు బాదావత్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మెకు సంపూర్ణ మద్దతు




కురవి డిసెంబర్ 19,మేజర్ న్యూస్ (సూర్య ):గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమస్యలపై రాష్ట్ర శాఖ పిలుపుమేరకు నేటి నుండి జరుగనున్న 48 గంటలు నిరవదిక సమ్మె కు గురు వారం ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు వెళ్లాలని నిర్ణయంలో భాగంగా ముందుగా 48 గంటలు నిరవధిక సమ్మె చేసి తర్వాత సమస్యలు పరిష్కరించకపోతే మళ్లీ నిరవేదిక సమ్మెకు వెళ్తామని తెలిపారు.ఆరు నెలలు గా అందని వేతనాలు వెంటనే అందించాలని కోరారు . భాషా పండితులను వెంటనే రెన్యూవల్ చేయాలన్నారు. ప్రతినెల గ్రీన్ ఛానల్ ద్వారా జీతాలు చెల్లించాలని, సుప్రీం కోర్ట్ ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం పనికి సమాన వేతనం ఇస్తూ 61 సంవత్సరాలపాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ ఎం బాబు, హెచ్ డబ్ల్యూ ఓ సునీత, రవి, మంగీలాల్ ధర్మ, బాలరాజు, శారదా గోవర్ధన్ శ్రీను, నాగమణి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య ఇబ్బందిలు తట్టుకోలేక వ్యక్తి ఆత్మహత్య



నెల్లికుదురు డిసెంబర్ 19 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని నరసింహుల గూడెం గ్రామానికి చెందినసిద్ధబోయిన కృష్ణ గత మూడు సంవత్సరాలుగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ బుధవారం రాత్రికుటుంబ సభ్యులతో భోజనం చేసి పడుకున్న అనంతరంఅర్ధరాత్రి సమయంలో అనారోగ్య ఇబ్బందిని తట్టుకోలేక వారి ఇంటి ముందు ఉన్న రేకుల షెడ్డు కిఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై రమేష్ బాబు తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాలప్రకారం మృతుని భార్యఉపేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకుఅనారోగ్య కారణంగానే ఆత్మహత్య చేసుకున్నట్లు కేసు నమోదు చేశామని తెలిపారు.

## అసెంబ్లీకి వచ్చే ఎమ్మెల్యేలు తాగి వస్తున్నారు అని ఎమ్మెల్యే హరీష్ రావు అనడం చాలా బాధాకరం

**హాస్యాస్పదం : జంగా రాఘవరెడ్డి**



కాజీపేట డిసెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య) అయ్యా హరీష్ రావు....అసెంబ్లీకి వచ్చే ఎమ్మెల్యేలు తాగి వస్తున్నారు. వాళ్లకి డ్రంక్కన్ టెస్టులు చేయాలని మీరు అనడం హాస్యాస్పదంగా ఉంది. ఈ విషయానికి వస్తే మొదట తాగుబోతులకి బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్న మీ మామ కేసీఆర్ కి మరియు మీ బామ్మర్ది కేటీఆర్ కి డ్రంక్కన్ టెస్టులు చేయించాలి. అసలు మీ ఆందోళన మరియు బాధను చూస్తుంటే ఒక్కటి మాత్రం అర్ధమవుతుంది. సభాపతి స్థానంలో ఒక దళిత బిడ్డ అయిన గడ్డం ప్రసాద్ కుమార్ కూర్చోవడం, కేసిఆర్, హరీష్ రావు, కేటీఆర్ జీర్ణించుకోలేక పోవడం. సభాపతి అయిన గడ్డం ప్రసాద్ కుమార్ ని సార్ అని అనవలసి వస్తుందని కెసిఆర్ అసెంబ్లీకి రాకపోవడానికి ముఖ్య కారణమని అర్థమవుతుంది. ఎందుకని అంటే ఒక దళిత బిడ్డను సార్ అని అనడం దొరలకు ఇష్టం లేదు కనుక. అసలు నిన్న అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు అయినటువంటి బట్టి విక్రమార్కను డిప్యూటీ స్పీకర్ గా సంబోధించారు. అసలు ఇక్కడ తెలుస్తుంది ఎవరికి డ్రంకన్ టెస్టులు చేయించాలా అన్నది. అసెంబ్లీ సందర్భంగా ఈ బిఆర్ఎస్ నాయకులు రోజుకి ఒక అవతారంలో వస్తున్నారు. ఈ నాటకాలన్నీ తెలంగాణ ప్రజలు ప్రత్యక్షంగా గమనిస్తూనే ఉన్నారు. ఇందులో భాగంగా బిఆర్ఎస్ నేతలు అందరూ అసెంబ్లీకి చేతులకి బేడీలు వేసుకుని రావడం జరిగింది. కానీ, ధరలు అయినటువంటి హరీష్ రావు మాత్రం చేతులకి బేడీలు వేసుకోలేదు ఇది మీ దొరల పోకడలకు నిలువెత్తు నిదర్శనం. హరీష్ రావు, కల్వకుంట్ల తారక రామారావు యొక్క ముఖ్య ఉద్దేశం ప్రభుత్వం చేస్తున్న మంచిని పక్క దారి పట్టించడమే తప్ప మరొకటి కాదు. ఓవర్సీస్ విద్యార్థుల స్కామ్ లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కమిషన్లు తీసుకుంటున్నారు అని బి ఆర్ ఎస్ నేతలు అసెంబ్లీలో మాట్లాడుతున్నారు. ఇది ఎలా ఉందంటే పచ్చకామెర్లు వచ్చిన వాడికి లోకమంతా పచ్చగానే కనిపిస్తున్నట్లు, దొంగే దొంగా, దొంగా అన్నట్లుగా కమిషన్ల రాజకీయాలు బి.ఆర్.ఎస్ పార్టీ వాళ్లు చేశారు గనక ఈరోజు నిజాయితీగా పనిచేసే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఇలా అనడం సరికాదు. ముందుగా హరీష్ రావు, కెసిఆర్ మరియు కేటీఆర్ కాళేశ్వరంలో మిషన్ భగీరథ, దళిత బంధు, ఈ కారు రేసింగ్ పథకాలలో మీరు లక్షల కోట్లు సంపాదించింది వాస్తవం కాదా అని, ఈ పథకాలలో జరిగిన అవినీతి మీద బహిరంగ విచారణకి కల్వకుంట్ల కుటుంబంతో పాటు బిల్లా రంగ హరీష్ రావు సిద్దమా అని జంగా రాఘవరెడ్డి అన్నారు.

## అక్రమఇసుక రవాణాకు చెక్ పెట్టే దిశగాట్రంచ్ కొట్టించిన తహసిల్దార్



నెల్లికుదురు డిసెంబర్ 19 మేజర్ న్యూస్(సూర్య) అక్రమ ఇసుక రవాణా తరలింపు రోజురోజుకీ పెరిగిపోతుందని దానికి చెక్ పెట్టేదిశగాగురువారం తాసిల్దార్ రాజు ఆదేశాల మేరకు మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి శివారు ఆఖేరు వాగులో ఆర్ ఐ అబ్దుల్ రెహమాన్ ట్రంచ్ కొట్టించారు.ఈట్రంచ్ లను ట్రాక్టర్ రవాణా దారులుపూడ్చిన్నట్లయితే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులుఉన్నారు.

# కష్టపడి చదివి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తేవాలి

**- సిహెచ్ మురళీకృష్ణ**

మరిపెడ,డిసెంబర్ 19,మేజర్ న్యూస్(సూర్య):జడ్పిహెచ్ఎస్ గుండెపుడి పాఠశాలలో (ఎస్ ఎస్ సి) విద్యార్థులకు అల్పాహారం (పౌష్టికాహారం )అందించడం. కొరకు మరిపెడ బంగ్లా వాస్తవ్యులు వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు,వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ అయిన శ్రీ దారం నాగేశ్వరరావు ముందుకు వచ్చి 30 వేల రూపాయలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ కష్టపడి చదివి 10/10 జిపిఏ సాధించి పాఠశాలకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరడం జరిగింది.అలాగే రాబోయే రోజుల్లో తప్పకుండా పాఠశాలకు నా వంతు సహకారం అందిస్తానని తెలియజేయడం జరిగింది.హెచ్ఎం సిహెచ్ మురళీకృష్ణ మాట్లాడుతూ, వచ్చే ఎస్ ఎస్ సి ఫలితాలలో మా పాఠశాల విద్యార్థులను మండలం లో ప్రథమ స్థానంలో ఉండేలా కృషి చేస్తామని.విరాళం అందజేసిన శ్రీ దారం నాగేశ్వర్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు



మిత్రులు పురుషోత్తం , సోమయ్య,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి పింగి సుజాత మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం సరోజ,కల్పన,దత్త ప్రసాద్,శ్రీనివాస్,రాజు,లింగా నాయక్,కృష్ణారెడ్డి, ఉషావాణి,మమత తదితరులు పాల్గొనడం జరిగింది.

# మినీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించిన వి.ఆర్.ఎస్ అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్

కాజీపేట డిసెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట పట్టణంలోని బాపూజీ నగర్ లో గల సిద్దు టెంట్ హౌస్ లో బిఆర్ఎస్ అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బట శ్రీనివాస్ ఆధ్వర్యంలో మినీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, తాజా మాజీ ఎమ్మెల్యే, హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ విచ్చేయగా, పాస్టర్ అయ్యగారు జాషువా ఆధ్వర్యంలో ప్రార్థన కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం క్రిస్మస్ కేక్ ను కట్ చేసిన దాస్యం వినయ భాస్కర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని చాలా గొప్పగా ప్రపంచంలో జరుపుకోవడం అలాగే యేసు మార్గంలో ప్రపంచ మానవాళికి రక్షణ సమాధానం... ప్రేమ, సంతోషం అని యేసుక్రీస్తు చెప్పిన మాటలు నేనే జీవము, నేనే సత్యము, నేనే మార్గము, నేనే మాటలు ఎంతో స్ఫూర్తిదాయకం అని, అలాగే క్రైస్తవ కుటుంబ సభ్యులందరికీ క్రిస్మస్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు వారన్నారు. ఈ కార్యక్రమంలో 47 వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగ్ రావు, బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్, సిరిమల్లె దశరథం, గబ్బేట కిరణ్ (సిద్దు) 47వ డివిజన్ అధ్యక్షుడు దువ్వ కనకరాజు, 62వ డివిజన్ అధ్యక్షుడు పాలడుగుల శివకుమార్,



కాటపురం రాజు, పాలడుగుల రామస్వామి, సుంచు కృష్ణ, ఎండి హుస్సేన్, దువ్వా నరేష్, గొల్లికొండ యాదగిరి, ఎండి సోనీ, ఎస్కే మహమ్మద్, అయ్యల దానం, ఇమ్మడి రవి, సిరిపాక కుమార్, ఎండి నయీమ్ జుబేర్, రామగిరి రామచందర్, గాజుల విజయ్, తేలుసారంగా పాణి, ఉపేందర్, మందా రాజ్ కుమార్, మండల సుబ్బు, పాస్టర్ మందకుమార్, ఎనగందుల నరేష్ (సన్నీ), బండి విజయ్ కుమార్, బారాబరి కుమార్, కక్కిరాజు, సేమియాను మాలోతు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏక సభ్య కమీషన్ చైర్మన్ షమీమ్ అక్తర్ కు వినతిపత్రం అందజేత



## మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారం తగిన వాటాలు దక్కాలి

## ఎంఇఎఫ్ జాతీయ నాయకులు కుమ్మరి రాజన్న

హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 19, మేజర్ న్యూస్ సూర్య:ఎంఇఎఫ్ జాతీయ నాయకులు కుమ్మరి రాజన్న ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ కమిటీ,ఏక సభ్య కమీషన్ చైర్మన్ షమీమ్ అక్తర్ కు వినతిపత్రం ఇవ్వడంతో జరిగింది. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో ఏక సభ్య కమిటీ చైర్మన్ షమీమ్ అక్తార్ ను ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు అనుమతిని ఇస్తూ సుప్రీంకోర్టు వెలువరించిన చారిత్రాత్మక తీర్పు ఆధారంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను తెలంగాణ రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారం మాదిగలకు వాటా దక్కేలా రిజర్వేషన్ల వర్గీకరణ చేయాలని, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు అయ్యే వరకు ఎలాంటి నియామకాలు గానీ, నూతనంగా నోటిఫికేషన్లు ఇవ్వద్దని స్పష్టం చేశారు.సరైన ఎంపరికల్ డాటాను సేకరించి సమాన న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తూరు ప్రభాకర్,సోమారపు ఐలన్న, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంద రాజు,వరంగల్ జిల్లా ఇంచార్జ పల్లె ఉదయ్ ,హనుమకొండ జిల్లా ఇన్చార్జి ఆకారపు మురళి,బొక్క మొగిలి,తోట శ్రీనివాస్,గడ్డం తిరుపతి,వనపాకల రాజయ్య,మునిగాల రవి,కరుణాకర్, సుద్దాల కుమార్, నర్సింగ రావు, బి. ప్రసాద్,జే.ఎల్లయ్య,కె.సతీష్ ,నెల్సన్,సంపత్ ,సుమలత , వీరేందర్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నారై ల ఆర్థిక సహకారం అభినందనీయం

### ప్రధానోపాధ్యాయులు వెంకట రాజయ్య



దంతాలపల్లి:డిసెంబర్19(సూర్య మేజర్ న్యూస్) మండలంలోని కుమ్మరి కుంట్ల జెడ్పిహెచ్ఎస్ హై స్కూల్ కు ఎన్ఆర్ఐ లు ఎస్ జి ఎఫ్ యూత్ అమెరికా 20000 రూపాయలు విలువగల మూడు గ్రీన్ బోర్డులు, ఒక సౌండ్ సిస్టం,మౌత,వాలీబాల్ కల్లూరి ప్రణయ్ యొక్క గ్రూప్ సభ్యులు అందరూ కలిసి డొనేట్ చేసారు.ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి ఇతర దేశాలలో స్థిరపడి, జన్మనిచ్చిన దేశానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ఏ దేశమేగినా ఎందుకాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని అన్నట్లు పుట్టిన గడ్డకు సేవ చేయాలనే సంకల్పంతో తన మిత్రులు (ఎస్ జి ఎఫ్ యూత్) అమెరికా సభ్యుల సహకారంతో 20వేల రూపాయల విలువగల వస్తువులను కుమ్మరి కుంట్ల పాఠశాలకు అందించినటువంటి వరంగల్ జిల్లా ధర్మసాగర్ మండలానికి చెందిన కల్లూరి ప్రణయ్ చేసిన ఆర్థిక సహకార అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమానికి ఎంతో ప్రోత్సాహం అందించినటువంటి హిందీ ఉపాధ్యాయులు రజనీకాంత్ కి ప్రధానోపాధ్యాయులు వెంకట రాజయ్య ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వై హర్షవర్ధన్ రెడ్డి, పి రమేష్,యకమల్లయ్య, కె వ

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



మరిపెడ,డిసెంబర్19,మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రం శివారులో ఉన్న మదర్సాఅరేబియా ఇమ్దాదుల్ ఉలూమ్ బాలుర ఉర్దూ పాఠశాల లో గురువారం నన్నె సాబ్,గౌసియా బేగం మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్-కేకే బ్రదర్స్ అండ్ కేకే ఇన్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ - ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర ఉర్దూ క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కేకే బ్రదర్స్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రతి మసీదు- మదర్సా లలో క్యాలెండర్స్ మా సంస్థ ద్వారా ఫ్రీగా వారికి ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మదర్స ప్రిన్సిపాల్ బది ఉజ్జమా నోమని,వసీం,అఫ్జల్,రజబ్ అలీ,సయ్యద్ లతీ ఫ్,మక్సూద్,ఖాసిం,యాకూబ్ పాషా,షేక్ హబీబుద్దీన్, సయ్యద్ సర్వర్,గౌస్,మత పెద్దలు పాల్గొన్నారు.

## జీసేస్ ప్రేయర్ హౌస్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

### నిర్వహించిన మరియదాసు



కాజీపేట డిసెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేటలోని జీజస్ ప్రేయర్ హౌస్ ఆధ్వర్యంలో కాజీపేట రైల్వే స్టేషన్ ముందు ఉన్న దూర ప్రాంతాల నుండి వచ్చిన ప్రయాణికులకు, యాచకులకు, పేదలకు, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమం జీజస్ ప్రేయర్ హౌస్ వ్యవస్థాపకులు పాస్టర్ మరియదాసు ప్రతి నెల ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్, కాంగ్రెస్ నాయకులు బట్టు దామోదర్, పాస్టర్ హెూషయ, పౌల్, కోర్నేలు, స్టాలిన్ తదితరులు హాజరై ఈ క్రిస్మస్ మాసంలో దేవుని సన్నిధిలో పేదలకు ఆహారం అందించడం జరిగింది.

## బలగం మొగిలయ్య కి ఆర్థిక సహాయం

నర్సంపేట,డిసెంబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య):దుగ్గొండి గ్రామ,మండల కేంద్రంలో ఈ రోజు అనారోగ్యంతో మరణించిన తెలంగాణ జానపద కళాకారుడు బలగం సినిమా ఫేమ్ పస్తం మొగిలయ్య గారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన టిపిసిసి కార్యదర్శి అశోక్ రెడ్డి. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య జ్ఞాపకార్థం 50000/- వేల రూపాయలు, నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవ రెడ్డి తరుపున 50000/- వేల రూపాయలు అందచేసిన టిపిసిసి కార్యదర్శి అశోక్ రెడ్డి.నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్ రెడ్డి ,నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్లు హింగె రామారావు ,బట్టు పైడి ,గ్రామ పార్టీ అధ్యక్షులు కొలిపాక బుచ్చయ్య ,నాచినపల్లి పిఏసిఎస్ వైస్ చైర్మన్ గుడిపెల్లి ధర్మారెడ్డి ,నియోజక వర్గ మాజీ యూత్ అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్ ,మండల యూత్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ,మండల ఉపాధ్యక్షులు లోనె శ్రీనివాస్ ,బ్లాక్ యూత్ వర్కింగ్ అధ్యక్షులు ద్యాగం శివాజీ,మండల యూత్ వర్కింగ్ అధ్యక్షులు సుకినె నాగరాజు,మండల నాయకులు రవీందర్,బండారి ప్రకాష్,కూరతోట సురేష్ మరియు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ముత్తూట్ మైక్రో ఫిన్ లో ఉద్యోగ అవకాశాలు

**-జిల్లా ఉపాది అధికారి టి. రజిత**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ,డిసెంబర్19, మేజర్ న్యూస్ (సూర్య ): మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో, ముత్తూట్ మైక్రో ఫిన్ లిమిటెడ్ కంపెనీ నందు మహబూబాబాద్, ఇల్లందు, కొత్తగూడెం బ్రాంచ్ లలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టులకు గాను అర్హత కలిగిన నిరుద్యోగ స్త్రీ, పురుష అభ్యర్థులకు ఉద్యోగావకాశాలను కల్పించుటకు ఈ నెల 21 న జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత తెలిపారు.అభ్యర్థులు డిగ్రీ, ఆ పైన విద్యార్హతలు కలిగి 20-30 మధ్య వయసు కలిగిన స్త్రీ, పురుష అభ్యర్థులు తేది: 21.12.2024 న ఉదయం 10.30 గం. ల నుండి మధ్యాహ్నం 2.00 గం.ల వరకు జిల్లా కేంద్రంలోని కురవి రోడ్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(నూతన కలెక్టరేట్), రూమ్ నెంబర్ 25, రెండవ అంతస్తు, నందు గల జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం లో జరుగు జాబ్ మేళాకు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు, రెజ్యూమ్ తో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకు సంజీవ్, ఫోన్ నెం. 9037957941, శంకర్ ఫోన్ నెం. 9948117530 లలో సంప్రదించి వివరాలు పొందవచ్చునని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

## సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల అందజేత



కురవి డిసెంబర్ 19,మేజర్ న్యూస్ (సూర్య ):ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు జాటోత్ రామచంద్ర నాయక్ ఆదేశాల మేరకు సీఎంఆర్ చెక్కులను కురవి మండల కేంద్రం లో గురువారం లబ్ధిదారులు కురవి గ్రామానికి చెందిన రాగం రామచంద్రుకి 60,000 / రూపాయలచెక్కును మండల ప్రధాన కార్యదర్శి ఆవిరె మోహన్ రావు అందజేశారు.కార్యక్రమంలో కురవి మండల ఉపాధ్యక్షులు బాలగాని శ్రీనివాస్ , ఆలయ ధర్మకర్త చిన్నం గణేష్ కురవి మండల యూత్ ఉపాధ్యక్షులు కొర్ని అనిల్ మండల సీనియర్ నాయకులు గుగులోతు బాలాజీ నాయక్,గంగారపు శీను,మల్సూర్, తదితరులు పాల్గొన్నారు.

# నాగారం గ్రామంలో పోలీస్ కార్డెన్ సర్చ్









### 25 లీటర్ల గుడుంబా 13 లీటర్ల లిక్కర్ స్వాధీనం

### గుడుంబా లిక్కర్ అమ్ముతున్న ముగ్గురు పై కేసు నమోదు

### కార్డెన్ సర్చ్ లో పాల్గొన్న ఏసిపి సతీష్ బాబు

పరకాల రూరల్ డిసెంబర్ 19 మేజర్ న్యూస్: పరకాల మండలం నాగారం మరియు పైడిపల్లి గ్రామాలలో వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పరకాల సీఐ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో డివిజన్ పోలీస్ బృందం తో కలిసి కార్డెన్ సర్చ్ నిర్వహించారు. కాటన్ సెర్చ్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పరకాల అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ సతీష్ బాబు హాజరయ్యారు. గ్రామంలో సరైన పత్రాలు లేని 20 ద్విచక్ర వాహనాలను పట్టుకోవడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వ నిషేధిత గుడుంబా పదివేల విలువచేసే 25 లీటర్లు. 13 లీటర్ల లిక్కర్ 8130 విలువ చేసే మద్యం స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ సతీష్ బాబు మాట్లాడుతూ ముఖ్యంగా యువత మద్యానికి బానిస కావద్దని చెడు అలవాట్లకు వ్యసనాలకు లోనై యువత జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారని ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారుచేసిన అమ్మిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహించిన వారిపై చట్టరీత్య చర్యలు తప్పవని అన్నారు. అదేవిధంగా సరైన పత్రాలు లేని వాహనాలను మొదటిసారిగా వదిలి పెడుతున్నామని మరోసారి పత్రాలు లేని వారిపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. గ్రామంలో తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదని ఇచ్చినచో తల్లిదండ్రులపై కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేశారు. గ్రామస్తులు యువత గంజాయి. అంబర్ గుట్కాలకు బానిస కావద్దని ఎవరైనా గుట్కాలు అమ్మినచో వారిపై చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్డెన్ సర్చ్ లో సిఐలు రంజిత్ రావు. సతీష్ కుమార్. ఎస్సైలు శివకృష్ణ . అశోక్ .పరమేశ్వర్. ట్రైనింగ్ ఎస్సైలు మరియు డివిజన్ పరిధి పోలీస్ బృందం తదితరులు పాల్గొన్నారు.

**ఏసిపి సతీష్ బాబు ను సన్మానించిన కట్కూరి**

పరకాల అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన సతీష్ బాబు మొదటిసారి నాగారం గ్రామానికి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి ఏసీపీని ఘనంగా సన్మానించారు. అనంతరం డివిజన్ పరిధిలోని సిఐలను ఎస్ఐలను ట్రైనింగ్ ఎస్సైలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఏసిపి సతీష్ బాబు దేవేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కిట్స్ వరంగల్ ఎన్ఎస్ఎస్
# క్లబ్ సాక్ విద్యార్థులు నిర్వహించిన ప్రత్యేక శిబిరం



### పర్యావరణం, సమాజ సేవకు ప్రధానంగా మద్దతు

హనుమకొండ డిసెంబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య)కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్ వరంగల్) విద్యా సంస్థ లోని స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (సాక్) ఆధ్వర్యం లో ఎన్ఎస్ఎస్ క్లబ్ ఏడు రోజుల ప్రత్యేక శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ శిబిరం ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె అశోక రెడ్డి ఆధ్వర్యం లో విద్యార్థు ల్లో పర్యావరణ అవగాహన, సామాజిక బాధ్యతను పెంపొందించడం లక్ష్యంగా నిర్వహించబడింది అని సగర్వంగా తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథి ప్రొఫెసర్ ఈసం నారాయణ,కాకతీయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ లాంచనంగా ప్రారంభించారు. కార్యక్రమం లో డాక్టర్ ఎం శ్రీలత, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్, ఎం నరసింహారావు, అసోసియేట్ డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్, డాక్టర్ చి సతీష్ చంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, ఇతర ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఆకర్షణ గూనిపర్తి గ్రామం పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున చెట్ల నాటివ్వడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథి ప్రొ ఈసం నారాయణ మాట్లాడుతు చెట్ల పెంపకం పర్యావరణ సమస్యలను ఎదుర్కోవడం లో కీలకమని, విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ లో చురుకుగా పాల్గొనాలని సూచించారు.ఈ సంధర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి మాట్లాడుతు టీమ్ విజయాన్ని అభినందిస్తూ ఈ కార్యక్రమం పర్యావరణాని కి మేలు చేయడమే కాకుండా, మా విద్యార్థు లలో బాధ్యతగల ప్రవర్తనను నూరిపోస్తుంది. ఇది సమగ్ర విద్యకు అనువైన అంశమని కూడా అన్నారు.ఈ 7 రోజుల ప్రత్యేక శిబిరం ఎన్ఎస్ఎస్ క్లబ్ సాక్ యొక్క శాశ్వత అభివృద్ధి, సామాజిక సంక్షేమం పట్ల అంకితభావాన్ని హైలైట్ చేస్తూ, భవిష్యత్ కార్యక్రమాలకు మంచి ఉదాహరణగా నిలిచింది.గూనిపర్తి గ్రామ ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ సారంగపాణి విద్యార్థు ల కృషిని అభినందిస్తూ ఈ కార్యక్రమానికి తమ మద్దతును అందించారు. శిబిరంలో స్వచ్ఛ భారత్ డ్రైవ్, అవగాహన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయి. ఇవి కళాశాల, సమాజం మధ్య బంధాన్ని బలోపేతం చేశాయి అని సగర్వంగా తెలిపారు.డాక్టర్ ఇంద్రసేన రెడ్డి, లైబ్రేరియన్, డాక్టర్ డి ప్రభాకరా చారి, అసోసియేట్ ప్రొఫెసర్, గుజ్జునూరి మనోహర్, ఎన్ఎస్ఎస్ విద్యార్థి నాయకుడి నాయకత్వం లో ఎన్ఎస్ఎస్ టీమ్ కృషిని ప్రశంసించారు. వారు పర్యావరణం, సామాజిక కారణాల పట్ల విద్యార్థుల అంకిత భావాన్ని మెచ్చుకున్నారు.

# అమిత్ షాను వెంటనే కేంద్ర మంత్రి వర్గం నుంచి సస్పెండ్ చేయాలి



### అంబేద్కర్ ని అవమానించిన బీజేపీ పార్టీ వెంటనే దేశప్రజలకు క్షమాపణ చెప్పాలి

హనుమకొండ ప్రతినిధి,డిసెంబర్ 19, మేజర్ న్యూస్ సూర్య:భారత దేశ పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అంబేద్కర్ ని అవమానకరంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షా ను వెంటనే కేంద్ర మంత్రిమండలి నుంచి భర్తరఫ్ చేయాలని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే నాయిని రాజేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు.హనుమకొండలోని అంబేద్కర్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పులమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేసి ర్యాలీగా సుబేదారి పోలీస్ స్టేషన్ వరకు పాదయాత్రగా వెళ్లి అమిత్ షా మీద చట్టపైరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ ఛైర్మన్ షమి మక్తర్ కి ఎస్సీ కులాలన్నింటికీ న్యాయం జరిగేలా సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరిస్తూ ఎస్సీ వర్గీకరణ పారదర్శకంగా ఆలస్యం కాకుండా వర్గీకరణ చేయాలని అన్నారు. కొందరు ఉద్యోగస్తులు ప్రజాప్రతినిధులు వర్గీకరణకు వ్యతిరేకంగా జనాభా నిష్పత్తిని మార్చే ప్రక్రియ చేస్తున్నారని వారిని కట్టడి చేసి అందరికీ న్యాయం జరిగేలా చూడాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రవీందర్ యాదవ్,మైనార్టీ విభాగం చైర్మన్ అజీజ్,డాక్టర్ సెల్ చైర్మన్ డాక్టర్ శ్రవణ్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మారెడ్డి ,స్టేట్ యూత్ జనరల్ సెక్రెటరీ శ్వేత,బాబు,ఎస్సీ విభాగం రాష్ట్ర నాయకులు ఆరూరు సాంబయ్య తాళ్లపల్లి విజయ్,భీమ వినయ్ ఎంవి రాజు ఆనంద్ పాల్ అడ్వకేట్ మహేందర్ భాస్కర్ రమేష్,కిరణ్, నరేందర్,మహిళా నాయకురాలు తాళ్లపెల్లి మేరీ సుధాకర్,రాజు,శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి అమిత్ షా బేషరతుగా బర్తరఫ్ చేయండి

### రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు హేయం

### సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు

హనుమకొండ డిసెంబర్ 19, మేజర్ న్యూస్ సూర్య,అంబేద్కర్ పై కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు హేయమని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా బేషరతుగా దేశ ప్రజానీకానికి క్షమాపణలు చెప్పాలని కేంద్ర హెూం మంత్రి పదవి నుంచి అమిత్ షాను తొలగించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ పేరును పలకటం ఫ్యాషన్ కాదని, అది సమానత్వం, స్వాతంత్రం, సామాజిక మార్పు కోసం జరిగిన విప్లవానికి ప్రతీక పేర్కొన్నారు. అంబేద్కర్ ది కోట్లాది పీడితులకుహన్యాయం, హక్కులను అందించిన ఒక చారిత్రక ఉద్యమం అన్నారు. అంబేద్కర్ ను దేవుడితో పోల్చడం, ఆయన ఆలోచన తత్వాన్ని, రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పాత్రను తగ్గించడానికి చేసిన ప్రయత్నం అన్నారు. ఇది బిజెపి సామాజిక ఐక్యత, ప్రజాస్వామ్య విలువల పట్ల అవహేళనకు సంకేతం అన్నారు. అంబేద్కర్ ను గౌరవించే ప్రజలు ఈ అవమానానికి ప్రతిస్పందనగా బిజెపికి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. అణగారిన జాతికి వేగుచుక్క అంబేద్కర్ అన్నారు. దళితులు బడుగు బలహీన వర్గాలు నేడు దేశంలో స్వేచ్ఛ వాయువులను పిలుస్తుందంటే కేవలం అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ఇచ్చిన హక్కు తప్ప ఏ దేవుడోహక్కిచ్చింది కాదని అన్నారు. ఎన్నికలకు ముందు అంబేద్కర్ పేరు జపం చేసి అధికారంలోకి వచ్చిన బిజెపి నేడు అంబేద్కర్ పేరు ఎత్తకూడదని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. మనువాద, మతోన్మాద ప్రభుత్వంలోహెూ భారత రాజ్యాంగంపై,హెూప్రభుత్వ రంగ సంస్థలపై బిజెపి ప్రభుత్వం దాడి చేస్తుంది అన్నారు. వీరి నుండి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు.

